# 3

# కొలొస్సయుల కొరకు పౌలు చేసిన ప్రార్థన

## కొలొస్సయులకు 1:9-14

వారు పొందిన ఆశీర్వాదములనుబట్టి ఆయన దేవునికి కృతజ్ఞతాస్తుతులతో కూడిన ప్రార్థన చేయుచున్నాడని పౌలు కొలొస్సీ క్రైస్తవులకు అభయమిచ్చాడు (1:3–8). 9వ వచనం మొదలుకొని 14వ వచనం వరకు, ఆయన ఆధ్యాత్మిక పరిజ్ఞానముల కొరకును సత్క్రియల ద్వారా ఉత్పన్నమగు సత్ఫలితముల కొరకును ప్రార్థించాడు. వారు బలపర్చబడినవారై, సహనముతోను సంతోషముగాను దేవున్ని, తేజోవాసులైన పరిశుద్ధుల స్వాస్థ్యములో పాలివారగునట్లు వారిని యోగ్యులనుగా చేసిన దేవున్ని సేవించవలెననునది ఈ విన్నపము చేయుటలోగల సదుద్దేశమై యున్నది (వచనాలు 9–12). అంధకార సంబంధమైన అధికారములో నుండి వారు విడుదల చేయబడి యేసు, వారిని విమోచించి, వారి పాపములను క్షమించిన యేసు రాజ్యములోనికి చేర్చుకొనబడ్డారు.

### వారి తెలివి మరియు ఆధ్యాత్మిక జ్ఞానము (1:9–12)

**9అందుచేత, ఈ సంగతి వినిననాటనుండి, మేమును మీ నిమిత్తము ప్రార్థన చేయుట మానక, మీరు సంపూర్ణ జ్ఞానమును ఆత్మసంబంధమైన వివేకమునుగలవారును, ఆయన చిత్తమును పూర్ణముగా గ్రహించినవారునై ...**

#### "అందుచేత, ఈ సంగతి వినిననాటనుండి, మేమును మీ నిమిత్తము ప్రార్థన చేయుట మానక" (1:9)

ఎపఫ్రా ద్వారా వారి విశ్వాసము, మరియు ప్రేమకు సంబంధించిన నివేదిక అందుకొనిన నాటనుండి పౌలు, తన సహచరులతో పాటు, కొలొస్సయుల కొరకు ఎడతెగక ప్రార్థించాడు (1:3–8). విల్యమ్ హెండ్రిక్సన్ ఇలా వ్రాయుచున్నాడు, "(ఈ లక్షణములను) మిళితము చేయగా, సంబోధింపబడుచున్న వారు జ్ఞానము, తెలివి, అధికారము, సహనము, దీర్ఘ శాంతము, ఆనందము, కృతజ్ఞత, మరియు ప్రేమ వంటి విషయములలో సమృద్ధిగా అభివృద్ధి నొందునట్లు వారి కొరకు అపొస్తలుడు ప్రార్థించుచున్నాడని మేము గమనించుచున్నాము."[1]

ఈ విభాగములో, కొలొస్సీ సంఘము మరి ఎక్కువగా ఎదుగవలెనని దేవుని వేడుకొనుటతో పాటు, వారి కొరకు చేయబడుచుండిన ప్రార్థనా విషయముల వివరములను పౌలు ఈ సహోదరులకు తెలియజేసాడు. తోటి క్రైస్తవుల కొరకు ప్రార్థనలు చేయునప్పుడు పౌలు చేసిన మనవులను పోలిన మనవులను వారి ప్రార్థనాంశములలో చేర్చుట ద్వారా క్రైస్తవులందరు ఇటువంటి ప్రార్థనా నమూనాను అనుకరించవలెను. (**ప్రార్థన చేయుట మానక,** అను పదజాలము గూర్చిన వివరము కొరకు, 1:3–4పై వ్రాయబడిన చర్చను గమనించుము.)

పౌలు తన ప్రార్థనలలో కొలొస్సయులను కలుపుకొనుచున్నాడనుట మాత్రమే కాదు, కానీ ఆయన అనేకమైన ఇతర సంఘముల కొరకును క్రైస్తవుల కొరకును ప్రార్థించాడని ఆయన రచించిన ఇతర పత్రికలు అందుకు నిదర్శనమైయున్నవి.[2] ఆయన ఇతరుల కొరకు ప్రార్థించుచునే, కొలొస్సయులు (కొలొస్సయులకు 4:3, 4) మరియు ఇతరులు కూడ ఆయన కొరకు ప్రార్థించవలెనని అందరిని మనవిచేసాడు.[3]

వచనం 9 మొదలుకొని 14వ వచనం వరకు గల ఘోషణలు ప్రార్థించుచుండినవారిలో వ్యక్తమైన వ్యక్తిగత లక్షణములను కొన్నింటిని వెల్లడిచేయుచున్నవి: (1) ప్రార్థనలకు ప్రత్యుత్తరములిచ్చునని దేవుని యందున్న విశ్వాసము; (2) ప్రార్థనలకు ప్రత్యుత్తరములిచ్చుటకు ప్రభువు సమర్థుడని ఆయన సామర్థ్యమందున్న నమ్మకము; (3) ఆయనతో గల సన్నిహిత సంబంధము; (4) ఇతరుల యెడల గల ఆసక్తి, ఆందోళన, మరియు అనురాగము; (5) ఎడతెరిపిలేకుండా ప్రార్థించుచుండుట; (6) విన్నపములలో నిర్దిష్టముగా నుండుట; (7) నిశ్చయాత్మకమైన వైఖరి; (8) అంతకంతకు అధికమగుచుండు ఆధ్యాత్మిక అభివృద్ధిలో నమ్మకము; (9) ఆధ్యాత్మిక అవసరతల గూర్చిన ఆందోళన; మరియు (10) ఆత్మ యొక్క మౌలిక అవసరములలో గల పరిజ్ఞానము.

పౌలు మరియు ఆయనతో కూడ నుండిన సహచరులు, కొలొస్సయుల కొరకు చేయుచుండిన ప్రార్థనలలో నాలుగు విన్నపములుండినవి. మొదటిది, ఈ సహోదరులు "సంపూర్ణ జ్ఞానమును," "ఆత్మ సంబంధమైన వివేకముగలవారును," "దేవుని చిత్తమును పూర్ణముగా గ్రహించినవారునై" *ఆధ్యాత్మిక పరిజ్ఞానము* కలిగియుండవలెను (9 వచనం). రెండవది, ప్రతి సత్కార్యములో సఫలులగుచు, దేవుని విషయమైన జ్ఞానమందు అభివృద్ధి పొందుచు, అన్ని విషయములలో ప్రభువును సంతోషపెట్టునట్లు, *ఆయనకు తగినట్టుగా నడుచుకొనవలెను* (10 వచనం). మూడవది, ఆయన మహిమశక్తినిబట్టి దేవుడు కొలొస్సయులను *ఆధ్యాత్మిక బలముతో* బలపరచవలెను (11 వచనం). నాలుగవది, వారి సహోదరులు *కృతజ్ఞతాస్తుతులతో కూడిన ఆనందము* అనుభవించవలెను (వచనాలు 9–12). నాలుగు మనవుల గూర్చి యింకా కొంచెము లోతుగా ధ్యానించుదాము.

### "మీరు సంపూర్ణ జ్ఞానమును, ఆత్మ సంబంధమైన వివేకముగలవారును, దేవుని చిత్తమును పూర్ణముగా గ్రహించినవారునై యుండవలెను" (1:9)

ఈ సహోదరులు ఆయన చిత్తమును పూర్ణముగా గ్రహించవలెను/**ఆయన చిత్తముతో** నింపబడవలెను (*plēroō*). ప్రవచన నెరవేర్పును (మత్తయి 1:22; 2:15), కొంత కాలము సంపూర్ణమగుటను (మార్కు 1:15), ఒక కార్యకలాపము లేక కార్యభారము సంపూర్తి యగుటను (మత్తయి 13:48; యోహాను 7:8) వ్యక్తము చేయుటకు *plēroō* యొక్క నానావిధ రూపములు ఉపయోగింపబడినవి. ఈ మాటకు తెలివి, జ్ఞానము, ఆనందము, లేక దుఃఖము[4] వంటి ఒక ప్రత్యేకమైన స్వభావముతో ప్రదానము చేయబడియుండుట యని కూడ అర్థము.

కొలొస్సయులు దేవుని చిత్తము గూర్చి సాధ్యమైనంత సంపూర్ణ సాంద్రతతో నింపబడవలెననియు, దేవుని చిత్తము గూర్చిన తెలివితోను ఆధ్యాత్మిక జ్ఞానముతోను సంపూర్ణముగా ప్రదానము చేయబడినవారై యుండవలెననియు పౌలు ప్రార్థించాడు. వారు పరిపూర్ణ ఆధ్యాత్మిక తెలివితో, ఆయన చిత్తమును గూర్చిన సంపూర్ణ అవగాహనతో

నింపబడవలెనని ఆయన ఆశించాడు. దేవుని సరిగా ఎరుగకుండా దేవుని సేవింపలేము (రోమీయులకు 10:1–3).

**తెలివియని** అర్థమిచ్చుటకు ఉపయోగింపబడిన (*epignōsis*) గ్రీకు పదమునకు, ఉపదేశింపబడిన విషయములను గ్రహించి వాటిని అభ్యసించుట ద్వారా సరిగ్గా, సంపూర్తిగా, మరియు క్షుణ్ణంగా తెలిసికొనుట యని అర్థము (వచనం 6 చూడుము). దీనిలో *gnōsis*ను మించిన పరిపూర్ణమైన జ్ఞానం ఇమిడియున్నది (2:3), అది ఏదైన ఒక విషయము గూర్చి ఒకరు పొందు మేధావి సంబంధమైన గ్రహణశక్తియై యున్నది. ఈ పదము ఊహాతీతమైన దైవశాస్త్ర సమాచారము గూర్చి సలహా ఇచ్చుటలేదు, కానీ నేర్చుకొని, అర్థంచేసికొని అనుభవించిన ఒక యథార్థమైన భావము యొక్క క్షుణ్ణమైన అవగాహనను తెలియజెప్పుచున్నది. దీనిని బైబిలు సంబంధమైన ఆలోచనతో ముడిపెట్టినప్పుడు, అది యేసు బోధనల ప్రకారము జీవించుట ద్వారా దేవుని చిత్తము యొక్క భావములోగల లోతైన పరిజ్ఞానములని అర్థమిచ్చును (హెబ్రీయులకు 5:14 చూడుము).

యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట తెలివికి మూలము అని సొలొమోను రచించాడు (సామెతలు 1:7; 9:10 చూడుము). ఆదేశము, అవలోకనము, లేదా అనుభవము ద్వారా పొందుకొనబడిన సమాచారము వలన విషయములు ఎరుగ యగును. జ్ఞానము, ఎరుకను సద్వినియోగము చేసికొనుట ద్వారా పొందుకొనబడిన పరిజ్ఞానమునకు ఫలితమై యున్నది. అవతలి వ్యక్తి అర్థంచేసికొనగల మాటల్లో ఒకరు వాని మనస్సులోని విషయములను బయలుపర్చినప్పుడు అట్టి తెలివి మరియొకరికి అబ్బును. ఆయన ఆలోచనలను దేవుడు పరిశుద్ధాత్మ ద్వారా అపొస్తలులకును ప్రవక్తలకును బయలుపర్చాడు (ఎఫెసీయులకు 3:3–5).

కొలొస్సయుల **ఆధ్యాత్మిక జ్ఞానము** (*pneumatikē sophia*) **మరియు గ్రహింపు** (*sunesis*) కొరకు పౌలు మరియు ఆయన సహచరులు సహితము ప్రార్థించారు. లేఖనములలో ఈ లక్షణములు తరుచుగా కలిసి పేర్కొనబడినవి (నిర్గమకాండము 31:3; 35:31; ద్వితీయోపదేశకాండము 4:6; 2 దినవృత్తాంతములు 1:10, 12) మరియు సామెతల గ్రంథంలో అత్యున్నతముగా పొగడబడినవి (1:2; 2:2, 6; 3:13; 4:5, 7 చూడుము).

"జ్ఞానము" తెలివిని ఆధారంచేసికొని ఆరోగ్యకరమైన అభిప్రాయమును అభివృద్ధిచేసికొనుటకు గల సామర్థ్యమై యున్నది. "జ్ఞానము"ను ఇదే ఉత్తరములో పౌలు మరి కొన్ని చోట్ల చేర్చాడు (1:28; 2:3; 3:16; 4:5). ఒకడు వాస్తవముల గూర్చిన మేధావి సంబంధమై ఎరుక కలిగియున్నంత మాత్రాన వానికి వాటి గూర్చిన జ్ఞానమున్నదను భావమునియ్య నవసరములేదు. వాస్తవముల గూర్చిన "ఎరుక" ప్రయోజనకరమైనదై యుండవలెనంటే దానితో పాటు "ఆధ్యాత్మిక జ్ఞానము" మరియు గ్రహింపు తప్పనిసరిగా ఉండవలెను. మనము ఆచరణాత్మకమును ఆధ్యాత్మికమునైన పరిజ్ఞానము లేని తెలివిని కలిగియుండవలెనని దేవుడు కోరుట లేదు. మానవాధారమైన జ్ఞానము మరియు గ్రహింపునకు తారతమ్యముగా ఆయన ప్రత్యక్షత ఆధ్యాత్మికమైనదై యున్నది (1 కొరింథీయులకు 2:13), దేవుని దృష్టిలో లోక జ్ఞానము (లేక తత్త్వశాస్త్రము) తెలివి తక్కువతనమై యున్నది (1 కొరింథీయులకు 1:20). కొలొస్సయులు భౌతిక విషయముల గూర్చిన జ్ఞానమును మించిన జ్ఞానము కలిగియుండవలెనని పౌలు కోరాడు. వారు ఆధ్యాత్మిక పరిజ్ఞానమును

సంపాదించుకొని దానివలన ప్రయోజనము పొందుకొనవలెననునదే పౌలు ఆతురతయై యుండినది.

దేవుని ప్రత్యక్షత ద్వారా దైవికమైన తెలివి కలుగును, అది పరిశుద్ధ బైబిలులో విశదముగా వ్యక్తముచేయుబడి యున్నది. మనము చేయు ప్రార్థనలు (యాకోబు 1:5), ఆయన వాక్యమును చదువుట, మరియు మనము ఆయన ఆజ్ఞలను పాటించుట (కీర్తనలు 19:7; 119:98) ద్వారా దేవుడు మన ఆధ్యాత్మిక జ్ఞానమును అభివృద్ధిచేయును. **సమస్త** "ఆధ్యాత్మిక జ్ఞానము మరియు అవగాహన" దేవుని కృపాబాహుళ్యము ద్వారా పొందుకొననగును గనుక అవి పూర్తిగా మానవుని యోగ్యత లేక ప్రయాసముపై ఆధారపడి అబ్బునవికావు.

## వారి క్రైస్తవ నడక మరియు ఫలము (1:9–12)

**[10]ప్రతి సత్కార్యములో సఫలులగుచు, దేవుని విషయమైన జ్ఞానమందు అభివృద్ధి పొందుచు, అన్ని విషయములలో ప్రభువును సంతోషపెట్టునట్లు, ఆయనకు తగినట్టుగా నడుచుకొనవలెను.**

### "ఆయనకు తగినట్టుగా నడుచుకొనవలెను" (1:9, 10)

కొలొస్సయుల యెడల ఆయన కలిగియున్న కోరికను వ్యక్తముచేయగలుగునట్లు పౌలు ఈ నాలుగు పదజాలములను ఉపయోగించాడు (1) "ఆయనకు తగినట్టుగా నడుచుకొనుడి," (2) "అన్ని విషయములలో ప్రభువును సంతోషపెట్టుడి," (3) "ప్రతి సత్కార్యములో సఫలులగుడి," మరియు (4) "దేవుని విషయమైన జ్ఞానమందు అభివృద్ధి పొందుడి."

వారు పైన పేర్కొనబడిన నాలుగు గుణగణములు కలిగియుండవలెనని ప్రార్థించక మునుపు, వారు ఆధ్యాత్మిక అవగాహనను మరియు జ్ఞానమునిచ్చు ఎరుకను కలిగియుండవలెనని పౌలు ప్రార్థించుచుండెను. ఆధ్యాత్మిక జ్ఞానము ఈ ఆధ్యాత్మిక లక్షణములను ప్రదర్శించు జీవితమునకు ఉత్పన్నము చేయవలెను. జటిలమైనదియు దేవుని భయము భక్తి లేనిదియునైన లోకములో, దేవుని దృష్టికి అంగీకారమును ఆయన చిత్తమునకు అనుకూలమునైన జీవితములో వారికి ఆనందానుభూతులనిచ్చు పరిజ్ఞానములు కొలొస్సయులకు అవసరమై యుండినవి. ఇశ్రాయేలు ప్రజలను ఆయన జ్ఞానయుక్తముగా పరిపాలించగలుగునట్లు దేవుడు ఆయనకు పై లక్షణములను అనుగ్రహించవలెనని సొలొమోను ప్రార్థించాడు (2 దినవృత్తాంతములు 1:10).

**నడుచుకొనవలెను,** అది ఆధ్యాత్మిక ప్రవర్తన, – దైవభక్తిగల జీవితము, శారీరక సంబంధమైన నడత కాదు – అని పౌలు భావమై యున్నది. దేవున్ని సంతోషపెట్టుటకు తగినట్టుగా జీవించు జీవితమును వర్ణించుటకు యేసు నడక అలంకారమును ఉపయోగించాడు (యోహాను 8:12; 12:35). దేవున్ని మరియు ఆయన చిత్తమును గ్రహించిన క్రైస్తవులు ఆయనను ప్రేమించుచు ఆయనకు లోబడుచు (యోహాను 14:15), తద్వారా ఆయనకు తగినట్టుగా నడుచుకొనుచున్నవారై యుండవలెను.

క్రైస్తవులముగా జీవించుటను వర్ణించుటకు పౌలు "నడుచుకొనుడి" అను పదమును ఒక రూపకాలంకారముగా తరుచుగా ఉపయోగించాడు.[5] నడుచుకొనుట క్రియాశీలతను

ధ్వనించుచున్నది. క్రైస్తవ జీవితము స్థానబద్ధమైన బతుకు బాణీ కాదు, కానీ ఆ జీవితమునందు యేసును సేవించుటలో గల ఎడతెరిపిలేని క్రియాశీలత దాగియున్నది. ఆయన అనుచరులు ఎల్లప్పుడును నడుచుచు నిలువబడి యుండవలసినదే[6] కానీ, ఎన్నడునూ కూర్చుండ కూడదని ఆజ్ఞాపింపబడి యున్నారు.

"తగినట్టుగా" నడుచుకొనుట పౌలుకు ముఖ్యమైన విషయమై యుండినది. "మీరు పిలుపునకు తగినట్లుగా ... నడుచుకొనవలెనని ... నేను మిమ్మును బతిమాలుకొనుచున్నాను" అని ఆయన రచించాడు (ఎఫెసీయులకు 4:3). క్రైస్తవులు దేవుని మెప్పునకు యోగ్యులగుటకు లేక దేవుని వరములకు తగినట్లుగా నడుచుకొనవచ్చునని ఆయన భావించలేదు. పౌలునకు వలెనే, యేసు శిష్యులందరును, వారేమైయున్నారో దేవుని కృప వలననే అయియున్నారు (1 కొరింథీయులకు 15:10). వారి జీవితములలో దేవుని మహిమను ప్రతిబింబించువారు ప్రభువునకు తగినట్టుగా నడుచుకొనుచున్నవారై యున్నారు. అబద్ధములాడుచు, వంచించుచు, అతని అధికార విధులను నిర్వర్తించుటలో విఫలుడగుచుండు రాజకీయవేత్త అని పదవికి తగినట్టుగా ప్రవర్తించుటలేదు. యేసు నడుచుకొనినట్లు నడుచుకొనుటకు ప్రయత్నము చేయని క్రైస్తవులు ప్రభువునకు తగినట్టుగా నడుచుకొనుటలేదని స్పష్టమగుచున్నది (1 యోహాను 2:5, 6). తగినట్టుగా జీవించవలెనను అభిప్రాయము పౌలు ఇదే విధముగా ఫిలిప్పీయులకు 1:27లోను 1 థెస్సలొనీకయులకు 2:11–12లోను ప్రకటించాడు (3 యోహాను 6వ వచనం చూడుము).

వారు ప్రభువును సంతోషపెట్టుటకు తగినట్టుగా నడుచుకొనగలుగునట్లు తెలివి కలిగియుండవలెనని పౌలు కొలొస్సయుల కొరకు ప్రార్థించుచుండెను. ఒకడు ఆయనను సంతోషపెట్టునట్లు నడుచుకొనక మునుపు వానికి దేవుని చిత్తమును గూర్చిన ఎరుక అవసరమై యున్నది. సమాచారము మరియు పరిజ్ఞానములు ఆచరణలో అమలుచేయబడితే తప్ప అవి నిరర్థకమైనవే. కొలొస్సయులు దేవుని దృష్టికి అంగీకారమైన విధంగా నడుచుకొనుటకు ఇంతకు పూర్వము పేర్కొనబడిన నాలుగు లక్షణములు సహాయకరంగా ఉండగలవు. వారు యేసు వలె అగునట్లు ఈ సద్గుణముల సహాయంతో వారి జీవితములను రూపొందించుకొనవచ్చును.

### "అన్ని విషయములలో ప్రభువును సంతోషపెట్టుము" (1:10)

**సంతోషపెట్టుట** (*areskeia*) క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే అగుపించును. దీని సహజాతీయ క్రియాపదము *areskō* పదునేడు పర్యాయములు ఉపయోగింపబడినది, అది దేవుని సంతోషపెట్టుట కంటే ఎక్కువ పర్యాయములు మానవులను సంతోషపెట్టుటను సూచించుచున్నది.[7] మనము యేసు చూపిన మాదిరిని అనుసరించుచు, ఇతరులను సంతోషపెట్టుటకు ప్రయత్నము చేయవలెనని రోమీయులకు 15:1–3 సూచించుచున్నది. ఆయన, తనను తానే సంతోషపర్చుకొనవలెనని ఉద్దేశించలేదు. దానికి బదులుగా, ఆయన మన నిందలను భరించాడు.

తెలివి మాత్రమే సరిపోదు. ఒంటరిగా అది విలువలేనిదౌతుంది. "కాబట్టి, మేలైనదిచేయ నెరిగియు ఆలాగు చేయనివానికి, పాపము కలుగును" అని యాకోబు రచించాడు (యాకోబు 4:17). ఆధ్యాత్మిక జ్ఞానము మరియు గ్రహింపును దేవుని సంతోషపెట్టు రీతిగా జీవితములోని ప్రతి పరిస్థితిలో అన్వయించుకొనుట వాటిని కలిగియుండుటలో గల ఉద్దేశమై

యున్నది. పరిశుద్ధ బైబిలులో పదిలపరచబడిన ప్రత్యక్షత లేకుండా ఎవడును ఆయన చిత్తమును ఎరుగలేడు, అనగా వాడు పరిశుద్ధ సత్యవేదము చాటిచెప్పుచున్న సత్యములను అర్థంచేసికొంటే తప్ప ఆయనను అన్ని విషయములలో ఏ ఒక్కడును సంతోషపెట్టలేడని అర్థము. **అన్ని విషయములలో** అనగా కొలొస్సయులు క్రైస్తవ జీవిములోని ప్రతి కోణమును పాటించుచు యేసు ఉపదేశములలో ఏ ఒక్క విషయమునైనను విడిచిపెట్టకూడదని పౌలు ఆశించాడు. వారి జీవితములను ఆయన బోధించిన సత్యమునకే పరిమితము చేసికొనుచు, ఆయన బోధలకు ఏదియు చేర్చక లేదా వాటిలో నుండి దేనినైనను తొలగించకుండుటకు చేయు ప్రయాసము కూడ దీనిలో కలుపుకొనబడియున్నది.

దేవుని సంతోషపెట్టువారు, కొంత మేరకు, ఇతరులను సంతోషపెట్టవలెను. ఇతరులు క్రీస్తువైపు ఆకర్షింపబడునట్లు ఆయన జీవితము క్రైస్తవేతరుల జీవితములను ప్రభావితము చేయవలెనని పౌలు తన మనస్సును కేంద్రీకరించాడు; గనుక ఆయన అందరికీ అన్నివిధములవాడయ్యాడు (1 కొరింథీయులకు 9:20-23). ఆయన ఇతరులను సంతోషపెట్టుటకు ప్రయత్నించాడు, వారిని అసంతుష్టిపర్చుటకు కాదు; అట్లయినప్పటికిని, దేవుని సంతోషపెట్టవలెననునదే ఆయన ప్రధాన లక్ష్యమై యుండినది. యేసు ప్రయోగాత్మకముగా పాటించినట్లుగానే, వారు ఇతరుల ప్రయోజనార్థమై వారిని సంతోషపెట్టవలెనని ఆయన క్రైస్తవులను మందలించాడు.

కొలొస్సయిలోని సహోదరులు ప్రతి విషయములోను దేవుని సంతోషపెట్టుచున్నవారై యుండవలెనని పౌలు ప్రార్థించుచుండెను. మనము దేవుని దృష్టికి ఎలా అంగీకారమైనవారమై యుండగలమో ఆయన మందలింపు మనకు ఒక సంక్షిప్తమైన వివరమునిచ్చుచున్నది.

### "ప్రతి సత్కార్యములో సఫలులగుచు" (1:10)

కొలొస్సయిలోని సహోదరులు దేవుని సంతోషపెట్టుటకు ఏమేమి చేయవలెనో బయలుపర్చుటకు పౌలు 9వ వచనం మొదలుకొని 12వ వచనం వరకు నాలుగు అసమాపక క్రియలను ఉపయోగించాడు: (1) **సఫలులు కావలెను**; (2) జ్ఞానమందు అభివృద్ధి పొందవలెను" (10 వచనం); (3) "ఓర్పును దీర్ఘశాంతమును కనుపర్చవలెను" (11 వచనం); (4) "తండ్రికి కృతజ్ఞతా స్తుతులు చెల్లింపవలెను"(12 వచనం).

"సఫలులగుట" ఒక సంయుక్త పదమై యున్నది *karpo-phorountes,* అనగా అందులో *karpos,* "ఫలము," మరియు *phoreō,* "ఫలించు" కలిసి యున్నవి. ఈ పదము యొక్క రూపములను పౌలు కొలొస్సీ పత్రికలో రెండు పర్యాయములు, ఇచ్చట మరియు 1:6లోను, ఇంకా రెండు పర్యాయములు రోమీయులకు 7:4, 5లోను ఉపయోగించాడు. క్రైస్తవులు ఫలించు ఫలము నీతిమంతమైన జీవిత విధానమై యుండవలెను. బహుగా ఫలించువారి ద్వారా దేవుడు మహిమపర్చబడును (యోహాను 15:8).

మనము ఆధ్యాత్మిక అవగాహన కలిగియున్నప్పుడు, దైవభక్తిగల లక్షణములను మన సొంతం చేసికొందుము, ఇతరులకు సహాయం చేయునట్లు వారిని చేరుకొను సేవాదృక్పథంగల జీవితములను కొనసాగించుదుము, మరియు ఇతరులు క్రీస్తును వెంబడించునట్లు వారిని ప్రభావితము చేయుదుము. దేవునిని సంతోషపెట్టువారు ఆధ్యాత్మికముగా ఉత్పాదనము కలిగించువారై యుందురు.

ఫలదాయకమైన జీవితములను అభివృద్ధి చేసికొని సత్క్రియలు అను ఫలమును ఫలించుట కంటే ఇతరుల లోపాలను కనుగొనుట బహుశా అతి సులువైన కార్యమై యుండును. ఆయన వాక్యమును ప్రకటించువారు వారి సందేశమునకు క్షుద్రమైన ప్రతినిధులై యుండకూడదు. సత్యమును మరియు సువర్తమానము యొక్క శోభను మన దైనందిన జీవితములో ఆచరణాత్మకముగా అమలు చేయుటయే వాటిని వెల్లడించుటకు ఒక ఉత్తమోత్తమమైన మార్గమై యున్నది. ప్రయోగాత్మక జీవిత ప్రబోధమే ప్రబోధింపబడగల ఉత్తమోత్తమమైన ప్రసంగమై యుండును.

మనము ఆయన చేసిన పనియై యున్నాము, గనుక క్రైస్తవులమైన మనము సత్కార్యములు చేయుటలో నిమగ్నమై యుండవలెను (ఎఫెసీయులకు 2:10). వారి ఆధ్యాత్మికమైన అంతర్గత సామర్థ్యమును అభివృద్ధి చేసికొనుచు ఆయనను నిస్వార్థముగా సేవించువారి ద్వారా ఆయన అత్యధిక కార్యసార్థకముగా పనిచేయును (ఫిలిప్పీయులకు 2:12, 13). సత్క్రియలు రక్షణను కలుగజేయవు లేదా అవి రక్షణకు యోగ్యమైన హేతువు కావు (ఎఫెసీయులకు 2:8, 9), అయితే నిత్యజీవమును పొందుకొనుటకు అవి అవసరమై యున్నవి (రోమీయులకు 2:7).

సత్క్రియలు ద్వారా క్రైస్తవ విశ్వాసి యొక్క విశ్వాసము వెల్లడియగును (యాకోబు 2:17–26). దేవునికి కార్యములు ముఖ్యమే, ఏలయనగా ఆయన వారి క్రియల ననుసరించి మానవాళికి తీర్పు తీర్చును (2 కొరింథీయులకు 5:10; 1 పేతురు 1:17; ప్రకటన 20:11, 12). క్రియలు చెడ్డవైనవారిని ఆయన శిక్షించును (రోమీయులకు 2:6–11).

### "దేవుని విషయమైన జ్ఞానమందు అభివృద్ధి పొందుము" (1:10)

ఆధ్యాత్మిక జ్ఞానము మరియు గ్రహింపును సంపాదించుకొనుట వలన క్రైస్తవులకు దేవుని చిత్తము గూర్చిన తెలివి కలుగుట మాత్రమే కాదు, కానీ దేవునినే ఎరుగుదుము. దేవుని తెలిసికొనుట అత్యంత ప్రముఖ్యమైన అంశమై యున్నది. జ్ఞానులు మరియు బలవంతులు వారి సామర్థ్యములు మరియు బలముల గూర్చి అతిశయించకూడదు; దానికి బదులుగా, వారు దేవునిని అర్థంచేసికొని ఆయనను వారి అవగాహన లోనికి తెచ్చుకొన్నారను వాస్తవమునుబట్టి ఆనందించవలెను (యిర్మీయా 9:23, 24). నిత్యజీవము దేవుని నెరుగుటపై ఆధారపడియున్నది (యోహాను 17:3). యేసు మరల వచ్చినప్పుడు, దేవుని నెరుగనివారిపై నిత్య నాశనము సంబంధమైన ప్రతీకారముతో ఆయన వ్యవహరించును (2 థెస్సలొనీకయులకు 1:6–8).

"దేవుని విషయమైన జ్ఞానము [*epignōsis*]" దేవుని గూర్చి బయలుపర్చబడిన జ్ఞానం మాత్రమే కాదు, కానీ ఆయనతో మనము అనుభవించు సన్నిహిత సంబంధము ద్వారా కలుగు అనుభవ జ్ఞానం కూడా కలిసియున్నది (1:9పై వ్రాయబడిన చర్చను చదువుము). దీనికి అదనంగా, మనము యేసు క్రీస్తు ద్వారా (యోహాను 1:14, 18; 12:45; 14:9), ఆయన సృజించిన సృష్టిలో (కీర్తనలు 19:1; రోమీయులకు 1:20), ఆయనను గూర్చి బైబిలులో లిఖితమైయున్న వర్ణనల ద్వారా, దైవభక్తిగల ప్రజల జీవితములు, మరియు మన ఆరాధన ద్వారా దేవుని చూడవచ్చును మరియు ఆయనను తెలిసికొనవచ్చును.

## వారి ఆధ్యాత్మిక బలము (1:11, 12)

**11ఆనందముతో కూడిన పూర్ణమైన ఓర్పును దీర్ఘశాంతమును కనుపరచునట్లు ఆయన మహిమ శక్తినిబట్టి సంపూర్ణ బలముతో బలపరచబడవలెననియు; ... తండ్రికి మీరు కృతజ్ఞతాస్తుతులు చెల్లింపవలెను.**

### "ఆయన మహిమ శక్తినిబట్టి సంపూర్ణ బలముతో బలపరచబడవలెను" (1:11)

కొలొస్సయులకు అవసరమై యుండిన ఆధ్యాత్మిక బలము మరియు **శక్తి** వారు దేవుని దృష్టికి యోగ్యమైనవారుగా నడుచుకొనునట్లు వారిని నడిపించిన పరిజ్ఞానముల ద్వారా కలుగును. వారి వంతును వారు నిర్వహించుచుండగా, వారిని బలపర్చుటకు దేవుడు తన వంతు కార్యములను తాను చేయుచుండును. జీవితములో ఎదురయ్యే కష్టములను జయించుటకు దేవుడు తన దైవికమైన శక్తి ద్వారా సహాయము చేయును, ఈ సహాయము లోకములోని సమస్యలను అత్యధికంగా మించినదై యుండును (1 యోహాను 4:4). మనకనుగ్రహించుటకు ఆయన యొద్ద అపరిమితమైన నిక్షేపమున్నది. "బలపరచబడవలెను" అని అనువాదము చేయబడిన క్రియా పదము వర్తమాన కాలిక కృదంత విశేషణం అసమాపక క్రియా రూపములో నున్నది గనుక అది ఒక్కమారు బలపర్చుట కాదు, కానీ అది దేవుని సొంత బలము నుండి వచ్చుచున్నదై నిరంతరాయముగా బలపర్చుచుండునదని దాని భావమై యున్నది.

గ్రీకులో, నామవాచకమైన *dunamei* మరియు *dunamoumenoi* అను అసమాపక క్రియా పదము (అక్షరాలా, "అధికారమిచ్చు శక్తితో") యొక్క సామ్యము "సమస్త శక్తితో బలపరచబడిన" అను అనువాదమువలన వెలికివచ్చినది. బహుశా పౌలు ఈ పదములతో శబ్ద చమత్కారమును ప్రయోగించుటకు ఉద్దేశించియుండవచ్చును. దేవుని మహిమాన్వితమైన అధికారములో నుండి క్రైస్తవులకు శక్తి అనుగ్రహింపబడినది. గ్రీకు పదము *dunamis* నుండి "dynamite" అను ఆంగ్ల పదము ఉత్పన్నమయ్యింది.

*Dunamis,* అంతర్జనితమైన శక్తి మరియు సామర్థ్యమునకును, *exousia,* చర్య తీసికొనుటకు గల హక్కు లేక బలమునకును ("అధికారము" అనియు – 1:13, "ప్రధానులు" లేక "అధికారులు" అనియు 1:16; 2:10, 15 – అనువాదము చేయబడినది) మధ్యగల వ్యత్యాసమును గుర్తించవచ్చును. ఇనప్పెట్టెను తెరుచుటకు శక్తి లేక సామర్థ్యము కలిగియున్నాడు (*dunamis*) కానీ దానిని తెరుచుటకు వానికి అధికారము లేక హక్కు (*exousia*) లేనివానిని దీనికి ఒక ఉదాహారణముగా చెప్పుకొనవచ్చును.

ఒకనిని రక్షించుటకు సువార్త దేవుని శక్తియై (*dunamis*) యున్నది (రోమీయులకు 1:16). యేసునందు విశ్వాసముంచువారు దేవుని పిల్లలగుటకు వారికి "అధికారము," హక్కు లేక సామర్థ్యము *(exousia)* అనుగ్రహింపబడును (యోహాను 1:12). యేసు అపొస్తలులకు శక్తిని (*dunamis*) మరియు దయ్యములపై అధికారమును వినియోగించుటకు హక్కును (*exousia*) ఇచ్చాడు (లూకా 9:1).

దేవుడు తన మహిమాన్వితమైన శక్తి (*kratos,* "శక్తి"; క్రొత్త నిబంధనలో దేవుని గూర్చి మాత్రమే ఈ పదము వాడబడినది) చొప్పున క్రైస్తవులకు అధికారమిచ్చాడు. ఇటువంటి

"శక్తి" దేవునియందు స్వతస్సిద్ధమైనదై యున్నది. యేసును పునరుత్థానునిగా లేపిన శక్తి ఇదే (ఎఫెసీయులకు 1:17-19). ఆయన యొక్క "మహిమాన్వితమైన శక్తి" వారు తమ జీవితములను దేవుని దృష్టికి అంగీకారమైనవిగా కొనసాగించగల తాలిమిని అభివృద్ధి చేసికొనుటకు క్రైస్తవులకు తోడ్పడును. దేవుడు మనకు శక్తి కలుగజేయును మరియు మనము నీతివంతమైన జీవితములు జీవించుటకు మనలను సమర్థవంతులనుగా చేయును.

దేవుని "మహిమాన్వితమైన" (*doxa*) శక్తి సర్వసాధారణంగా మానవునికి బయలుపర్చబడినట్లుగా సంభ్రమాశ్చర్యములను గొలుపు దేవుని ప్రభావమును మరియు అధికారమును సూచించును. మనలో ప్రతి ఒక్కరము దేవుని మహిమను పొందలేని తక్కువవారముగా కనబడుదుము (రోమీయులకు 3:23).

వారు ప్రభువునందు నిరంతరాయముగా (*endunamousthe*) బలవంతులై యుండవలెనని పౌలు ఎఫెసీయులను మందలించాడు (ఎఫెసీయులకు 6:10). ఈ బలము పరిశుద్ధాత్మ సహాయము వలన కలుగును (ఎఫెసీయులకు 3:15-18). పరిశుద్ధాత్మ క్రైస్తవుల అంతరంగమందుండి, లోకములో ఉన్నవాని కంటే గొప్పవాడై యున్నందునుబట్టి, విశ్వాసులు లోకమును జయించునట్లు వారికి సహాయము చేయును (1 యోహాను 4:4).

**"ఆనందముతో కూడిన పూర్ణమైన ఓర్పును దీర్ఘశాంతమును కనుపర్చుము" (1:11)**

వారిని స్థిరమైనవారినిగాను, సహనముగలవారినిగాను, మరియు ఆనందభరితులుగాను చేయవలెనని దేవుడు కొలొస్సయులను ఆయన మహిమశక్తినిబట్టి శక్తిమంతులనుగా చేసాడు. ఏ. టి. రాబర్ట్సన్ **స్థిరత్వము** మరియు **సహనము** గూర్చి ఇలా వ్యాఖ్యానించుచున్నాడు:

> సహనము [*hupomonēn*, "స్థిరత్వము" అని అనువదింపబడినది] అనగా పిరికితనము లేక నిరాశతో కూడిన అధైర్యము లేకుండా, యుద్ధ వాతవరణంలో నున్న సైనికుల వలె "కొనసాగించుట," ఏదైన ఒక పనిని మానివేయవలెనని శోధింపబడినప్పుడు పట్టుదల మరియు నిశ్చలతతో కొనసాగించుట; మరియు దీర్ఘశాంతము [*makrothumian,* "సహనము" అని అనువదింపబడినది] అనగా, ఆగ్రహము, కసితీర్చుకొనుట, ప్రతీకారము తీర్చుకొనకుండ దీర్ఘకాలము సహించుచు భరించుటయై యున్నది. ఈ రెండు పదములు ఒకదానినొకటి శేషపూర్ణముగా పూరించుచు తరుచుగా కలిసి కనబడుచుండును (2 కొరింథీయులకు 6:4, 6; 2 తిమోతి 3:10; యాకోబు 5:10-11).[8]

ఒకరు ఒక లక్ష్యమును సాధించుటకు చేయు ప్రయత్నములో, కష్టములు మరియు పరీక్షలు ఎదురైనప్పుడు సహితము పట్టుదలతో నిలిచియుండునట్లు వారిని నడిపించు లక్షణము స్థిరత్వమై యున్నది. జీవితములో గాయములు మరియు ఆయాసములు ఎదురైనప్పటికిని వాటిని భరించి సేవించుటకు ప్రోత్సాహమును సహనము సమకూర్చును. ప్రతీకారము ఒక సహజ ప్రవృత్తియై యున్నది, కానీ పగతీర్చుకొనుటను సహనము ప్రక్కకు నెట్టివేసి, క్రైస్తవుడు తన శక్తులను అంతకంటే ముఖ్యమై యున్న విషయముపై దృష్టి కేంద్రీకరించి అపకారము తలపెట్టినవారికి ఉపకారము చేయుట ద్వారా మేలు చేత కీడును జయించగలుగునట్లు దేవుని యొద్ద వేచియుండుటకు అనుకూలతను కలుగజేయును (రోమీయులకు 12:17, 19).

పూర్ణమైన **దానంతటిని పొందుకొనుట,** కొలొస్సయులు సాధించవలసిన ఒక లక్ష్యమున్నదను భావమును తెలుపుచూ స్థిరత్వము మరియు సహనముతో సంబంధము

కలిగియున్నది. ఈ లక్షణములలో పరిపూర్ణత, లేక పరిపక్వము సాధించు దిశగా వారు ప్రయాసపడవలసి యున్నది. దేవుని సహాయముతోను వారి వ్యక్తిగత ప్రయాసముతోను ఎదుగుచు, వారు జీవితములో తారసపడు కష్టములను జయించుచు, సహనమును పరీక్షించు సంగుతులతో సంఘర్షణ పడినప్పుడు వారి క్రైస్తవ శీలమును అట్టిపెట్టుకొనుటకు సమర్థులగుదురు.

H. C. G. Moule ఇలా చెప్పుచున్నాడు, "పరిశుద్ధులలో నుండు దైవిక శక్తి యొక్క సంపూర్ణతా ఫలితము ప్రాథమికముగా 'ఎదైన ఒక గొప్ప కార్యము చేయుట' కాదు కానీ పరలోక ఆనందముతో నిండిన హృదయముతో పాటించుచు సహించుటయై యుండవలెను."[9] క్రైస్తవులు సహనము కలిగియుండవలెనని దేవుడు కోరుచున్నాడు, వారు ఇతరమైన దేనినైనను మించిన దానిని ప్రదర్శించవలెనని ఆయన వారిని గూర్చి ఆందోళన చెందుటలేదు.

వారు క్రైస్తవులైనందుకు సహించవలెననునది క్రీస్తు నందు సహోదరులు సహోదరీలైనవారు కలిగియుండవలెనని పౌలు కోరుచుండిన "శక్తి"యై యుండినది – అది వారు అద్భుతములు చేయగల శక్తి కాదు, అట్లయినను యేసు చేసిన శక్తిమంతమైన కార్యములు ప్రస్తావింపబడినప్పుడు (మత్తయి 11:20, 21, 23; 13:54). ఇదే పదము "సూచకక్రియలు" లేక "అద్భుతములు" అని అనువదింపబడినది. అద్భుతములు వాటి ఉద్దేశమును నెరవేర్చినవి – దేవుని చిత్తమును అవి ధ్రువీకరించినవి. అవి యేసు అభిషక్తత్వమును (యోహాను 20:30, 31; అపొస్తలుల కార్యములు 2:22), అపొస్తలుల అధికారమును (2 కొరింథీయులకు 12:12), మరియు ప్రబోధింపబడుచుండిన వాక్యమునకు దైవికమైన మూలము కలదని (మార్కు 16:20; అపొస్తలుల కార్యములు 14:3; హెబ్రీయులకు 2:3, 4) ప్రమాణికరించినవి. దేవుని యెడల వారికుండిన ప్రేమనుబట్టి వారు జయించుటకును యేసు కొరకు జయప్రదముగా జీవించుటకును క్రైస్తవుల కనుగ్రహింపబడిన శక్తి అద్భుతముల కంటే ఎక్కువ ప్రాముఖ్యమైన విషయమై యున్నది (1 కొరింథీయులకు 13:1–3).

వారి జీవితములలో నుండిన దేవుని శక్తి అద్భుతములుచేయుట కొరకు ఉద్దేశింపబడినదని చెప్పబడలేదు, కానీ అది వారి ఆధ్యాత్మిక ప్రయోజనము కొరకే ఉద్దేశింపబడనది. దేవుని వలన కలిగిన శక్తిద్వారా అధ్భుతములు చేయబడినప్పటికిని, ఇటువంటి శక్తి కొందరు క్రైస్తవులు మాత్రమే పొందుకొనిరి (1 కొరింథీయులకు 12:29, 30). లోకములో వాని పనులలో నిమగ్నమైయున్న దుష్టునికి విరోధముగా పోరాడునప్పుడు సహాయము చేయుటకు క్రైస్తవులందరికిని శక్తి అనుగ్రహింపబడి యున్నది (1 యోహాను 4:4). క్రైస్తవులందరును దుష్టుని ఎదిరించి వానికి విరోధముగా పోరాడవలసినప్పుడు వారికి అవసరమైయున్న సహాయమును పరిశుద్ధాత్మ మరియు దేవుడనుగ్రహించు ఆధ్యాత్మిక సర్వాంగ యుద్ధ కవచము సమకూర్చును (ఎఫెసీయులకు 6:10–18).

బహుశా, **ఆనందముతో** అనునది "ఓర్పు మరియు దీర్ఘశాంతము"నకు (12 వ.; KJV; NKJV; RSV) బదులుగా, "కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట"కు సంబంధించినదై యుండవలెను (12 వ.; NASB; NIV; NRSV), క్రైస్తవులు ఆనందముతో నిండియుండవలెను. మన ఈ ఆనందము నీతియుక్తమైన బ్రదుకులో నుండి ఉధ్భవింపవలెను, అప్పుడు అది మనలను క్రీస్తునందు ఆనందింపజేయును (ఫిలిప్పీయులకు 4:4).

**“తండ్రికి కృతజ్ఞతాస్తుతులు చెల్లింపవలెను” (1:12)**

ఈ పత్రిక ప్రారంభములో నేరచింపబడిన అభివాదములలో (1:3-8), కొలొస్సయులనుబట్టి ఆయన తన ప్రార్థనలలో దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాడని పౌలు తెలియజెప్పాడు (1:3పై గల వ్యాఖ్యానమును చూడుము). పౌలు తనను తాను ఒక మాదిరిగా చూపించుచు, వారు కూడ కృతజ్ఞతాస్తుతులు చెల్లింపవలెనని వారికి ఆదేశమిలిచ్చాడు. ఉపాధ్యాయుడు ఎల్లప్పుడు ఆయన చేయు ఉపదేశములకు సరిపడు మాదిరియై యుండవలెను.

కృతజ్ఞతాస్తుతులు ఎడతెరిపిలేకుండా చెల్లింపబడవలెను మరియు తండ్రికి అవి ఆనందముతో అర్పింపబడవలెను (1థెస్సలొనీకయులకు 5:18) ఏలయనగా వారు తేజోవాసులైన పరిశుద్ధుల స్వాస్థ్యములో పాలిభాగస్థులై యుండునట్లు ఆయన ఈ క్రైస్తవులను యోగ్యులను చేసాడు. ఆయన దేవునిని తండ్రి యని ప్రస్తావించుట ద్వారా, పౌలు కొలొస్సయులకును దేవునికిని మధ్య ఒక సంబంధమును స్థాపించాడు. విశ్వాసము ద్వారా, బాప్తిస్మము పొందిన మనందరివలెనే (గలతీయులకు 3:26, 27) - వారి దేవుని పిల్లలై యుండిరి.

## తేజోవాసులైన వారి రాజ్యములోనికి ప్రవేశము (1:12బి, 13)

**[12బి]తేజోవాసులైన పరిశుద్ధుల స్వాస్థ్యములో పాలివారమగుటకు మనలను పాత్రులనుగా చేసిన తండ్రికి మీరు కృతజ్ఞతాస్తుతులు చెల్లింపవలెననియు దేవుని బతిమాలుచున్నాము. ఆయన మనలను అంధకారసంబధమైన అధికారములో నుండి విడుదలచేసి, తాను ప్రేమించిన తన కుమారునియొక్క రాజ్యనివాసులనుగా చేసెను.**

**“తేజోవాసులైన పరిశుద్ధుల స్వాస్థ్యములో పాలివారమగుటకు మనలను పాత్రులనుగా చేసెను” (1:12)**

మొదటిదిగా, కొలొస్సీ సహోదరులు (ఆధ్యాత్మిక) స్వాస్థ్యములో **పాలివారగుటకు పాత్రులని** పౌలు వర్ణించుచున్నాడు. “పాత్రులనుగా,” అను పదము నిర్ణీతంకాని (కాలము విషయములో) అసమాపక క్రియాపదమై యుండుటనుబట్టి, దేవుడు మనలను యోగ్యులను చేసిన చర్య యొక్క సంపూర్ణతను అది వ్యక్తము చేయుచున్నది. ఈ పదము “సామర్థ్యముగలవారు, సరిపోయినంతటివారు, సముచితమైనవారై యుండునట్లు చేయుటకు” అని అర్థమిచ్చు గ్రీకు *hikanōsanti* అను పేరు క్రియాపదము నుండి అనువదింపబడనది. ఈ పదము క్రొత్త నిబంధనలో ఇంకొక్కమారు మాత్రమే కనిపించును, అచ్చట అది “మనలను సముచితమైనవారినిగా చేసినవాడు” అనియు (2 కొరింథీయులకు 3:6; NASB) లేక “మాకు సామర్థ్యము కలిగించియున్నాడు” అనియు (KJV) అనువదింపబడినది. దేవుని చేత వాగ్దానము చేయబడిన స్వాస్థ్యము కొరకు తమ్మునుతాము పాత్రులుగా చేసికొనుటకు, ప్రజలు వారి సొంత సమర్థతలనుబట్టి, అసమర్థులై యుంటున్నారు. మరొకరు - యేసు - చేసిన కార్యము ఈ యోగ్యతను సాధ్యము చేయుచున్నది. దేవుడు, ఈ గొప్ప ఆశీర్వాదమునకు ఆధారభూతుడైనవాడు, కొలొస్సీ సహోదరులను యేసు ద్వారా పాత్రులనుగాచేసి, వారు స్వాస్థ్యమును పొందునట్లు వారిని సమర్థవంతులను చేసాడు. ఈ స్వాస్థ్యము

పరలోకమందలి నివాసమై యున్నది (1 పేతురు 1:3, 4). పరిశుద్ధపరచబడినవారు పరలోకమును పంచుకొందురు; దేవుని కృపావాక్యము ద్వారా ఇది సాధ్యపడును (అపొస్తలుల కార్యములు 20:32).

వారి పాపములో మరణించువారు యేసుతో కూడ నుండుటకు పరలోకములో ప్రవేశించలేరు (యోహాను 8:21). మలినమైనదేదియును దేవుని పరలోక పట్టణములోనికి ప్రవేశింపనేరదు (ప్రకటన 21:27). పాపులు క్షమింపబడితే తప్ప, వారు తేజోవాసులైన పరిశుద్ధులతో కూడ పాత్రులుకారు. ఆయనయందుండువారి పాపములను (2 కొరింథీయులకు 5:21; ఎఫెసీయులకు 1:7) – అనగా, విశ్వసించి బాప్తిస్మము పొందుట ద్వారా దేవుని పిల్లలైనవారి పాపములను (గలతీయులకు 3:26, 27). యేసు రక్తము తీసివేయును (1 యోహాను 1:7). ఈ విధంగా ఆయన పాపులైనవారిని నీతిమంతులునుగా చేసి ఇంతవరకు ఇచ్చట ముచ్చటించుకొనబడిన స్వాస్థ్యమును వారు పొందునట్లు వారిని పాత్రులను గావించును.

వాస్తవానికి ఈ స్వాస్థ్యమును పొందువారెవరు? నాలుగవది, *గ్రీకు క్రొత్త నిబంధన* యొక్క సవరింపబడిన కూర్పు, "మనకు" బదులుగా (NASB) పాఠ్యభేదమైన "మీరు" పాత్రులు అని వాడుచు (ఇది NIV చేత కూడ అంగీకరింపబడినది) ఇది మూలగ్రంథ సంబంధమైన అతి గొప్ప అధికారమును కలిగియున్నదని చెప్పుచున్నది.[10] "మీరు" అను పదము కొలొస్సయులు పాత్రులని అది వారి వరకే పరిమితం చేయును, అయితే "మనలను" అను పదము వారిని, పౌలును మరియు మిగిలిన సకల క్రైస్తవులను కలుపుకొనుచున్నది. ఎలానైతేనేమి, ఈ రెండు సందర్భములలో కూడ అర్థము అంతగా మారదు, ఏలయనగా కొలొస్సయుల మొత్తంమీద క్రైస్తవులందరికి ప్రతినిధులై యున్నారు.

"పంచుకొనుట"కు వాడబడిన గ్రీకు పదము *merida* (*meris* యొక్క ద్వితీయావిభక్తి, ఏకవచనము), సామాన్యంగా వాటాలుగా విభాగింపబడగల భూములను లేదా ఇతర ఆస్తులు పంచుకొనబడు సందర్భములలో వాడబడుతుంది (లూకా 10:42; అపొస్తలుల కార్యములు 8:21; 16:12). "స్వాస్థ్యము" (*klēros*) యొక్క మూల అర్థము "ప్రత్యేకముగా గుర్తువేయబడిన వస్తువు" లేక "ప్రత్యేకముగా కేటాయింపబడిన మొత్తము." అది "వేయబడిన" "చీట్లు" గూర్చి కూడ వాడబడినది (మత్తయి 27:35; మార్కు 15:24; లూకా 23:34; యోహాను 19:24; అపొస్తలుల కార్యములు 1:26), పరిచర్యలో పాలుపొందు సందర్భములో (అపొస్తలుల కార్యములు 1:17), మరియు స్వాస్థ్యము పంచబడినప్పుడు (అపొస్తలుల కార్యములు 26:18; 1 పేతురు 5:3) కూడ ఉపయోగింపబడినది.

క్రొత్త నిబంధనలో వాగ్దానము చేయుబడిన స్వాస్థము మొదటి ఒడంబడికలో వాగ్దానము చేయబడిన స్వాస్థ్యము కంటే (హెబ్రీయులకు 8:6) ఉత్తమమైనదై యున్నది. పాత ఒడంబడికలో (నిర్గమకాండము 32:13; సంఖ్యాకాండము 26:53) ప్రధానంగా ఐహిక ఆశీర్వాదములు మరియు ఆస్తులు కలుపుకొనబడి యున్నవి (ద్వితీయోపదేశకాండము 5:32, 33). దేవుని రాజ్యమును మొదట వెదకు వారికి క్రొత్త నిబంధనలో ఐహికమైన శ్రద్ధాపూర్వక చింత వాగ్దానము చేయబడినది (మత్తయి 6:33); కానీ, అంతకు మించి ముఖ్యమైనది, ఆధ్యాత్మిక మరియు పరలోక ఆశీర్వాదములు వాగ్దానము చేయబడినవి (ఎఫెసీయులకు 1:3; 1 తిమోతి 4:8).

తిరిగి జన్మించినవారి చేత పరలోకము స్వాస్థ్యముగా పొందుకొనబడును (1 పేతురు 1:3, 4). ఏదైన స్వాస్థ్యము సామాన్యంగా సంపాదించుకొనబడదు లేక అర్హులని ఇవ్వబడదు. ఇది దానిని ఇచ్చువాని ఇష్ట ప్రకారము ఇవ్వబడుతుంది మరియు సాధారణంగా వ్రాతమూలకమైన వీలునామా ద్వారా ప్రధానము చేయబడుతుంది. మొదటి నిబంధన విషయములో సరిగ్గా ఇదే నిజమై యుండినది, రెండవ నిబంధన విషయంలో కూడ ఇదే నిజమై యున్నది (హెబ్రీయులకు 9:15). మానవ కుటుంబములలో పిల్లలు సాధారణంగా స్వాస్థ్యమును పొందుకొను వారసులై యుందురు.

స్వాస్థ్యము కుమారులై యున్నవారికి ఇవ్వబడును (రోమీయులకు 8:16, 17; గలతీయులకు 4:6, 7), ఏలయనగా పరలోక సంబంధమైన స్వాస్థ్యమును పొందుకొనుటకు వారు మాత్రమే పాత్రులై యున్నారు. జన్మించుట (1 పేతురు 1:3) మరియు దత్తత చేసికొనబడుట (రోమీయులకు 8:15; గలతీయులకు 4:4–5; ఎఫెసీయులకు 1:4–6) మానవులు దేవుని పిల్లలగుటకు గల మార్గములుగా నివేదింపబడినవి. దేవుని పిల్లలగుటకు ఒకడు నూతనముగా జన్మించవలెను. ఈ జన్మము నీటి మూలముగాను పరిశుద్ధాత్మ మూలముగాను కలుగునని యేసు వివరించాడు (యోహాను 3:5). పరిశుద్ధాత్మ బయలుపర్చిన వాక్యము (యోహాను 6:63; 1 పేతురు 1:22–23) – విశ్వాసమునకు మూలాధారమైనది (రోమీయులకు 10:17) – మరియు నీటి బాప్తిస్మము ద్వారా, మానవులు దేవుని కుమారులుగా చేయబడుదురు (గలతీయులకు 3:26, 27). ఒక సంబంధిత ఉదాహరణము అపొస్తలుల కార్యములు 8:12లో ఇవ్వబడియున్నది: "అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు యేసుక్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతని నమ్మి, పురుషులును స్త్రీలును బాప్తిస్మము పొందిరి."

పరిశుద్ధాత్మ చేత బయలుపరచబడిన దేవుని వాక్యము ద్వారా తిరిగి జన్మించినవారు (యోహాను 14:26) **పరిశుద్ధులు** అని పిలువబడుదురు. ఈ పదమునకు సంబంధించిన సహజాతీయ క్రియాపదము యొక్క రూపమునకు (*hagioi*) "పరిశుద్ధ పరుచుట" (*hagiazō*) అని అర్థము. పరిశుద్ధులు వాక్యము చేత ప్రతిష్ఠింపబడుదురు (యోహాను 17:17) మరియు వారు **తేజోవాసులైన** కుమారులై యున్నారు. యేసు అనుచరులు లోకమునకు వెలుగైయున్నారు (మత్తయి 5:14). మనము ఆయన నుండి, లోకమునకు వెలుగై యున్నవాని నుండి (యోహాను 3:21; 8:12) వెలుగును పొంది యున్నాము గనుక, మనము వెలుగై యున్నాము. వెలుగు కుమారులముగా (యోహాను 12:36; 1 థెస్సలొనీకయులకు 5:5 చూడుము), మనము జీవపు వెలుగు కలిగియున్నాము (యోహాను 8:12).

"వెలుగులో నున్న పరిశుద్ధులు" ఎవరు? వీరు ఇహలోక జీవులా లేక దూతలా? "పరిశుద్ధులు" అను పదము యొక్క అదే గ్రీకు పదము కొన్ని పర్యాయములు "పరిశుద్ధము" అని అనువదింపబడినది. అది పాత నిబంధన కాలము నాటి దేవుని ప్రజలను (మత్తయి 27:52), యేసును వెంబడించువారిని (అపొస్తలుల కార్యములు 9:13, 32; రోమీయులకు 8:27; 12:13), లేదా దూతలను (మార్కు 8:38; లూకా 9:26; అపొస్తలుల కార్యములు 10:22) సూచించవచ్చును. బహుశా, పౌలు ఎక్కువగా సకల యుగములందు రక్షింపబడి పరలోక స్వాస్థ్యమును పొందువారిని సూచించి యుండును. వీరిలో ధర్మశాస్త్రమునకు ముందటి కాలములో దేవుని గౌరవించినవారు, మోషే కాలము నాటి యూదులు మరియు

అన్యజనులు, మరియు క్రైస్తవ యుగములో రక్షింపబడినవారు కూడ కలుపుకొనబడి యుందురు. క్రీస్తు పునరుత్థానమునకు ముందు సజీవులైయుండిన కొందరు "పరిశుద్ధులు" అని పిలువబడిరి (మత్తయి 27:52). ఈ సమూహములో మొదటి నిబంధన క్రింద యేసు మరణము ద్వారా విమోచింపబడనవారు చేరియుందురు (హెబ్రీయులకు 9:15). "చీకటిలో నుండి వెలుగు లోనికిని సాతాను అధికారము నుండి దేవుని వైపునకును తిరిగి, నా యందలి విశ్వాసము చేత పాపక్షమాపణను, పరిశుద్ధపరచబడినవారిలో స్వాస్థ్యమును పొందుకొనిన" అన్య క్రైస్తవులు సహితము ఇందులో చేరియుందురు (అపొస్తలుల కార్యములు 26:16-18). "పరిశుద్ధపరచబడిన" అనగా "వేరు చేయబడిన, పరిశుద్ధము చేయబడిన, పరిశుద్ధులుగా చేయబడిన" అని అర్థము.

వెలుగునకును చీకటికిని గల తారతమ్యమును గమనించవలెను. ఈ రెండును అదే స్థలములో ఉండలేవు. వెలుగు చీకటిని తరుముతుంది. దేవునిలో చీకటనేదే లేదు, ఏలయనగా దేవుడు వెలుగై యున్నాడు (1 యోహాను 1:5).

### "ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదల చేసాడు" (1:13)

క్రైస్తవులు **అంధకార సంబంధమగు అధికారము వలన** కలిగెడు ప్రాణాపాయము నుండి **తప్పింపబడినవారని** చెప్పుచు, పౌలు వెలుగునకును చీకటికినిగల తారతమ్యమును గూర్చిన వివరణను కొనసాగించాడు. దుష్టుని నుండి (మత్తయి 6:13), భౌతిక మరణము నుండి (మత్తయి 27:43; 2 కొరింథీయులకు 1:10), పాపనియమ మరణము నుండి (రోమీయులకు 7:24), రానైయున్న ఉగ్రత నుండి (1 థెస్సలొనీకయులకు 1:9-10), మరియు శోధన నుండి (2 పేతురు 2:9) తప్పింపబడిన సందర్భములో "విడుదలచేయుట" (*hruomai*) ఉపయోగింపబడినది. 'బందీలుగా చెరలో నున్న వారిని విడుదల చేయుట' దీని మౌలిక అర్థమై యున్నది. "పాత్రులునుగా చేసెను" మరియు "మనలను విడుదలచేసెను" అనునవి ఒకే కాలము ఆనాటి ప్రస్తావనలై యున్నవి. కొలొస్సీలోని క్రైస్తవులు పాత్రులుగా చేయబడినవారై వారు విడుదల కూడ పొందియున్నారు. స్వాస్థ్యమును పొందుకొనుటకు పాత్రులుగా చేయబడినవారు అంధకార సంబంధమగు అధికారము నుండి తప్పింపబడి విడుదల చేయబడినవారై యున్నారు.

12 మొదలుకొని 13వ వచనం వరకు పేర్కొనబడిన కార్యములు - "పాత్రులనుగా చేసెను." "విడుదల చేసెను." మరియు "నివాసులనుగా చేసెను" - యేసు రాజ్యములో ప్రవేశించువారిని గూర్చి వర్ణనాత్మకమైనవై యున్నవి. యేసు రక్షకుడై యున్నాడు; ఆయన లేకుండా ఏ ఒక్కడును పాత్రుడు కాడు లేదా తప్పింపబడలేడు. వారి పాపిష్ఠి పరిస్థితి నుండి పాపులైనవారు తమ్మునుతాము విడిపించుకొనలేరు. వారు ఈ పని చేయగలిగినట్లయితే, వారిని రక్షించుటకు యేసు ఈ లోకమునకు వచ్చియుండెడివాడు కాదు. దేవుడు యేసు క్రీస్తుద్వారా, విశ్వాసముతో యేసుకు లోబడువారిని విడుదల చేయును (హెబ్రీయులకు 5:9).

13వ వచనంలో పౌలు అంధకారంలో ఉన్నవారిని శత్రువు చేత చెరగా పట్టబడినవారితో పోల్చుచున్నాడు. వారిని బానిసలుగా చేసికొని బందీలుగా వాని అధీనములో ఉంచుకొనునట్లు వారు శత్రువును అనుమతించారు. సాతాను బంధకములలో బానిసలుగా ఉన్నవారిని వారి

చెర నుండి దేవుడు విడిపించి వారిని ఆయన రాజ్యములోనికి చేర్చుకొనగలడు.

దేవుడు "మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదల చేసాడు" అను ప్రకటనలో తను సహితము ఒకడని పౌలు తనను తాను కలుపుకొన్నాడు. "అధికారము" (*exousia*) అనునది అపొస్తులుల కార్యములు 26:18లో వాడబడిన అదే పదమై యున్నది (1:11 గూర్చిన వ్యాఖ్యానమును చూడుము). "అంధకారము," వెలుగునకు పరస్పరము విరుద్ధమయిన ప్రతిపాదన, పాపిష్ఠి విషయముల గూర్చి అన్నీ కలిసియున్న పదమై యున్నది; అది వెలుగుతో పొసగని విషయమై యున్నది.
పౌలు ఇలా వ్రాయుచున్నాడు,

> మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్ణీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు? క్రీస్తునకు బెలియాలుతో ఏమి సంబంధము? అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది? దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమిపొందిక? (2 కొరింథీయులకు 6:14-16).

అంధకారము అనగా సహజంగానే వెలుగు లేదని అర్థము మరియు వెలుగునకు చీకటి వ్యతిరేకము. దేవుడు వెలుగులో నివసించును (1 తిమోతి 6:16), అంధకారములో నివసించడు. అంధకార సంబంధమైన అధికారము పాపము యొక్క ప్రపంచము (యోహాను 3:19), వంచన (2 కొరింథీయులకు 11:13-15), మరియు అజ్ఞానమై యున్నది (ఎఫెసీయులకు 4:18). ఈ ప్రపంచము అపవాది చేత అదుపుచేయబడుచున్నది; సువార్త వెలుగు వారిపై ప్రకాశించకుండునట్లు అవిశ్వాసులైనవారి మనోనేత్రములకు వాడు గ్రుడ్డితనము కలుగజేయును (2 కొరింథీయులకు 4:4). క్రీస్తునంగీకరించనివారు అంధకారములో నిలిచియుందురు (ఎఫెసీయులకు 5:8), కానీ అట్టి అంధకారము వారు దానిని అనుమతించునంత వరకే పెత్తనం చెలాయించును. క్రీస్తు నంగీకరించినవారు అంధకారములో నిలిచియుండరు (1 థెస్సలొనీకయులకు 5:4) మరియు వారు అంధకార క్రియలతో సహవాసము కలిగియుండరు.

అపవాది, ఈ లోకమునేలువాడు మరియు వాడు ఈ లోక దేవతయై యున్నాడు (యోహాను 12:31; 14:30; 16:11; 2 కొరింథీయులకు 4:4), వాని అంధకార సంభంధమైన ప్రపంచములో నిలిచియుండువారిని వానిస్వాధీనంలో ఉంచుకొనుచున్నాడు. వారు ఈ లోక సంబంధమైన అంశములన్నిటితో పాటు (1 యోహాను 5:19), అంధకార సంబంధమైన అధికారము క్రింద ఉన్నారు (లూకా 22:53). "పాపము చేయు ప్రతివాడును పాపమునకు దాసుడు" అని యేసు సెలవిచ్చాడు (యోహాను 8:34). "చేయు" - గ్రీకు భాషలో గల వర్తమాన అసమాపక క్రియాపదము, నిరంతరము కొనసాగుచుండు చర్యను సూచించును. పాపము చేయుచూనే యుండువాడు పాపమునకు బానిస యగును.

పౌలు ఇలా వ్రాయుచున్నాడు:

> లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించుకొందురో, అది చావు నిమిత్తముగా పాపమునకే గాని, నీతి నిమిత్తముగా విధేయతకే గాని దేనికి మీరు లోబడుదురో దానికే దాసులగుదురని మీరెరుగరా? (రోమీయులకు 6:16).

పేతురు కుడా ఇదే అభిప్రాయమును వెలిబుచ్చాడు: "ఒకడు దేనివలన జయింపబడునో, దానికి దాసుడగును గదా" (2 పేతురు 2:19). మానవులు పాపమునకును అపవాదికిని తమ్మునుతాము వశముచేసికొనుట వలన వారు వాని ఇష్టప్రకారమే చేయుటకు చెరగా పట్టబడి యుంటున్నారు (2 తిమోతి 2:26).

రోమీయులకు వ్రాసిన పత్రికలో, పాపులు "పాపమునకు అమ్మబడినవారై యున్నారు" అని వివరించుచూ, పాపము పెత్తనం చెలాయించుటవలన కలుగు పర్యవసానము గూర్చి పౌలు రచించాడు (7:14). వారు "చేయగోరు దానిని" వారు "చేయుటలేదు," కానీ దానికి బదులుగా వారు "ద్వేషించు దానినే" చేయుచున్నారు (7:15). వారి జీవితములను అదుపుచేయుచుండు అంశము "వారియందు నివసించు పాపమే" (7:20). దేవుడు, యేసు క్రీస్తు ద్వారా, పాపమునకు బానిసలై యున్నవారిని సాతాను సంబంధమైన శక్తులు మరియు ఆధ్యాత్మిక మరణము నుండి విడుదల చేయును (7:24, 25). ఆయన వారిని అంధకార సంబంధమైన అధికారము, సాతాను రాజ్యము నుండి తప్పించి, వారిని వెలుగులోనికి, యేసు రాజ్యములోనికి మార్చును.

క్రైస్తవులు ప్రధానులతోను, అధికారులతోను, అంధకార సంబంధులగు లోకనాధులతోను పోరాడవలసి యున్నది (ఎఫెసీయులకు 6:12). మనము ఇక అంధకార క్రియలలో నిమగ్నమై యుండరాదు (ఎఫెసీయులకు 5:11). దానికి బదులుగా, అంధకార సంబంధమగు క్రియలను విడిచిపెట్టి వెలుగు సంబంధమైన యుద్ధ కవచనమును ధరించుకొనవలెను (రోమీయులకు 13:12). మనము దేవునితో సహవాసము కలిగియుండునట్లు, వెలుగులో నడుచుకొనవలెను, చీకటిలో కాదు, ఏలయనగా దేవునిలో చీకటి ఎంతమాత్రమును లేదు (1 యోహాను 1:5-7). వెలుగు కంటే విశేషంగా చీకటినే ప్రేమించువారి క్రియలు చెడ్డవై యున్నవి (యోహాను 3:19). తీర్పు దినాన, దాగియున్న అంధకార క్రియలను యేసు వెలుగులోనికి తెచ్చును (1 కొరింథీయులకు 4:5).

"వారు చీకటిలో నుండి వెలుగులోనికిని, సాతాను అధికారము నుండి దేవుని వైపునకును తిరుగునట్లు ... వారి కన్నులు తెరచుటకై" యేసు అతనిని అన్యజనుల యొద్దకు పంపించుచున్నాడని ఆయన పౌలుకు తెలియజెప్పాడు (అపొస్తలుల కార్యములు 26:18). వారి మనోనేత్రములు తెరచుకొన్నవారు "విశ్వాసము చేత పాపక్షమాపణను, పరిశుద్ధపరచబడినవారిలో స్వాస్థ్యమును పొందుదురు" (అపొస్తలుల కార్యములు 26:16-18). పెంతుకొస్తు దినాన పేతురు చేసిన ప్రసంగమునుబట్టి, వారు మారుమనస్సు నొంది బాప్తిస్మము తీసికొనినప్పుడు విశ్వాసులు క్షమింపబడుదురు (అపొస్తలుల కార్యములు 2:38). ఒకడు నీటి మూలముగాను ఆత్మ మూలముగాను జన్మించిన తరువాత (యోహాను 3:5), క్షమింపబడినప్పుడు, వాడు దేవుని రాజ్యములోనికి ప్రవేశించును. అనగా, అప్పుడతడు అంధకార సంబంధమయిన అధికారమును వదిలిపెట్టి వెలుగు ప్రపంచంలోనికి ప్రవేశించునని అర్థము.

క్రైస్తవులు గూర్చి పౌలు ఇలా వ్రాయుచున్నాడు, "మీరు పూర్వమందు చీకటియై యుంటిరి, ఇప్పుడైతే ప్రభువునందు వెలుగై యున్నారు; ... వెలుగు సంబంధులవలె నడుచుకొనుడి" (ఎఫెసీయులకు 5:8); "మీరందరు వెలుగుసంబంధులును పగటి సంబంధులునై యున్నారు. మనము రాత్రి వారము కాము, చీకటి వారము కాము" (1 థెస్సలొనీకయులకు 5:5). పేతురు కూడ అంధకారము, దానికి ప్రతిగా వెలుగును ప్రస్తావిస్తూ ఒక రూపకాలంకారమును

ఉపయోగించాడు. దేవుడు "చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచాడు; ఏలయనగా ఒకప్పుడు ప్రజగా ఉండక, యిప్పుడు దేవుని ప్రజయైతిరి; ఒకప్పుడు కనికరింపబడక, యిప్పుడు కనికరింపబడినవారైతిరి" అని పేతురు రచించాడు (1 పేతురు 2:9బి, 10).

**"తాను ప్రేమించిన తన కుమారునియొక్క రాజ్యనివాసులనుగా చేసెను" (1:13)**

దేవుడు మనలను తాను ప్రేమించిన తన కుమారునియొక్క రాజ్యనివాసులనుగా చేయుట, క్రైస్తవులు ఆనందంగా అనుభవించు మరొక ఆశీర్వాదమై యున్నది. "నివాసులనుగా చేసెను" (*methistēmi*) అనగా, ఒక చోట నుండి మరొక చోటికి మార్చుట లేక భిన్నమైన దృష్టికోణమును అంగీకరించుటకు ఒప్పింపబడుట. నశించినవారు సాతాను సంతానమై యున్నారు (మత్తయి 13:38; 1 యోహాను 3:8, 10) మరియు వాని ఇష్టప్రకారము చేయుటకు వాని ఆధీనములో ఉన్నారు (యోహాను 8:44; 2 తిమోతి 2:26). ఏది ఏమైనా, వీరు అపవాది ఆధీనములో నుండి విడిపింపబడి ఆయన రాజ్యనివాసులుగా యేసు పరిపాలనలోనికి మార్చబడవచ్చును. క్రైస్తవులు యేసు క్రీస్తు ద్వారా, అధికారం చెలాయించు అంధకార ప్రపంచంలో నుండి దేవుని చేత విడిపింపబడి, క్రీస్తు రాజ్యనివాసులుగా చేయబడ్డారు.

తండ్రియైన దేవుడు కొలొస్సయులను శత్రువైన అపవాది అధికారములో నుండి విడిపించి వారిని తాను ప్రేమించిన తన కుమారునియొక్క రాజ్యనివాసులనుగా చేసాడు. "విడుదల చేసెను" మరియు "నివాసులనుగా చేసెను" అను రెండు పదములు గ్రీకులో అనిర్దిష్ట (వ్యాకరణ) కాలములో ఉన్నవి: ఈ విశ్వాసుల విషయంలో సంభవించిన "విడుదల" మరియు "నివాసులనుగా చేయుట" యను సంఘటనలు గతంలో సంభవించినవి. రాజ్యనివాసులనుగా చేయబడిన వారితోపాటుగా పౌలు తనను తాను కలుపుకొన్నాడు. "వారు బాప్తిస్మము పొందినప్పుడు, క్రీస్తును అంగీకరించినప్పుడు" ఇది సంభవించినదని జే. బి. లైట్‌పుట్ ఒక ఆలోచన చెప్పుచున్నాడు.[11]

"తాను ప్రేమించిన తన కుమారుడు" (*ho huios tēs agapēs autou*) అను తరువాత మాటల్లో తండ్రి కుమారుల సంబంధము చిత్రీకరింపబడినది. అక్షరాలా, "ఆయన ప్రియతమ కుమారుడు" అని దీని అర్థము. ఈ సంబంధము అనురాగసహితమై అనుబంధమై యున్నది. యేసు బాప్తిస్మము పొందుచున్న సమయంలో, "ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు" అని దేవుడు పరలోకము నుండి పలికాడు (మత్తయి 3:17). పేతురు, యాకోబు, మరియు యోహానుల యెదుట యేసు రూపాంతరము పొందిన పర్వతముపై దేవుడు ఇదే ప్రకటనను పునరుక్తము చేసాడు (మత్తయి 17:5). తండ్రి ఆయనను ప్రేమించుచున్నాడనియు (యోహాను 3:35; 5:20; 10:17; 15:9; 17:23, 24, 26) ఆయన తండ్రికి లోబడుచున్నాడు గనుక ఆయన తండ్రి ప్రేమ యందు నిలిచియున్నాడనియు (యోహాను 15:10) యేసు సవివరంగా ఉపదేశించాడు. యేసు, దేవుని ప్రేమ వస్తువై మాత్రమే గాక, నశించుచున్న మానవాళి యెడల దేవుడు కలిగియున్న ప్రేమ యొక్క అభివ్యక్తమై యుండెను. దేవుడు తన ప్రేమ ఎంత గొప్పదై యున్నదో విశదపర్చుటకు తన అద్వితీయ కుమారుని అనుగ్రహించాడు (యోహాను 3:16). ఆయన "సరిగ్గా తండ్రి ఆజ్ఞాపించినట్లే" చేయుట ద్వారా తన తండ్రి యెడల కలిగియుండిన ప్రేమను యేసు కనుపర్చాడు (యోహాను 14:31).

"రాజ్యమునకు" అను పదములోని "కు" గ్రీకులో "లోనికి" అను అర్థమిచ్చు *eis* అయియున్నది. కొలొస్సయులు అంధకార సంబంధమయిన అధికారము "నుండి" (*ex,* అనగా "లో నుండి" అని అర్థము) విడుదల చేయబడి యేసు రాజ్యము "లోనికి" మార్చబడి, తద్వారా ఆయన పరలోక రాజ్య పౌరులయ్యారు (ఫిలిప్పీయులకు 3:20). ఈ పత్రిక వ్రాయబడుచుండిన కాలములో ఆయన రాజ్యము ఒక వర్తమానకాల వాస్తవమై యుండినది. భవిష్యత్తులో యేసు రాజ్యము స్థాపింపబడవలెనని ఎదురుచూచువారు ఆయన రాజ్య స్వభావమును మరియు దేవుని కాలపట్టికను అపార్థం చేసికొనుచున్నారు. కొలొస్సయులు – నీటి మూలముగాను ఆత్మ మూలముగాను పుట్టినవారందరి వలెనే (యోహాను 3:5) – అపవాది అధికారాధీనములో నుండి యేసు క్రీస్తు రాజ్యము లోనికి మార్చబడిరి. వారు వర్తమానకాల రాజ్యములో ఒక భాగమై యుండిరి.

క్రీస్తు రాజ్యము "క్రీస్తుయొక్కయు దేవునియొక్కయు రాజ్యము" అని కూడ పిలువబడుచున్నది (ఎఫెసీయులకు 5:5). ఇది నిజము ఏలయనగా క్రీస్తు రాజ్యము "పరలోక రాజ్యమై" యున్నది (మత్తయి 3:2), లేక "దేవుని రాజ్యమై" యున్నది (మార్కు 4:11). "సమీపించి" యున్నదని ప్రబోధింపబడిన రాజ్యము (మత్తయి 3:2; 4:17) ఇదివరకే "మీ దగ్గరకు వచ్చియున్నది" అని చెప్పబడిన రాజ్యము (లూకా 10:9) ఇదే. "నా రాజ్యము ఈ లోకసంబంధమైనది కాదు ... నా రాజ్యము ఇహసంబంధమైనది కాదు" అని యేసు చెప్పాడు (యోహాను 18:36). ఈ ప్రకటన ద్వారా, ఆయన రాజ్యము ఇహలోక సంబంధమైనదై, భౌతిక అధికారముగలదై యుండదని భావించాడు. రాబర్ట్ జి. బ్రాచర్ మరియు యూజిన్ ఏ. నిడా ఇలా వ్రాయుచున్నారు, "**ఆయన ప్రియ కుమారుని రాజ్యము** ఒక భౌగోళిక స్థలమని భావింపబడకూడదు, కానీ విశేషంగా ఒక 'పరిపాలన' లేక 'అధికార ప్రపంచము' అని ఎంచబడలేను."[12]

## క్రీస్తునందు మనకును లభ్యమగు క్షమాపణ (1:14)

**ఆ కుమారునియందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ కలుగుచున్నది.**

### "ఆ కుమారునియందు మనకు విమోచనము" (1:14)

13వ వచనంలో పౌలు అలంకార భాషలో ప్రారంభించిన అంశాన్ని కొనసాగించాడు. కొలొస్సయులు, పౌలుతో పాటు, విమోచింపబడి ఆధ్యాత్మిక చెర నుండి విడుదల చేయబడ్డారు. క్రీస్తు యేసునందు, ఒకే ఒక్క విమోచనా మూలాధారమైయున్నవాని యందు ఉన్నవారు, ఆనందంగా అనుభవించు పాపక్షమాపణ, **విమోచన** ఫలితమై యున్నది.

Moule సరిగా గ్రహించిన అవగాహన ఇలా ఉన్నది:

> 13వ వచనం నుండి ముందుకు వెళ్లక మునుపు, "కుమారుని యందు" అను పదజాలమును గమనించండి, అది "ద్వారా," లేక "చేత" కాదు. అది క్రీస్తుతో కూడ నున్న సమైక్యతాభావాన్ని కలుగజేయుచున్నది ... విమోచనము, విమోచకుని మరణ కార్యము చేత సంపాదింపబడినది, విశ్వాసము ద్వారా విమోచకుని లోకాతీతమైన వ్యక్తి/పురుషమూర్తి లోనికి చేర్చుకొనబడువారి నిమిత్తమై యున్నది.[13]

కొలొొస్సయులు, క్రైస్తవులందరు పాటించు విధంగానే బాప్తిస్మము పొంది, క్రీస్తు లోనికి ప్రవేశించారు. యేసునందుండుట ముఖ్యమై యున్నది ఏలయనగా ప్రతి ఆధ్యాత్మిక ఆశీర్వాదము ఆయనయందున్నది (ఎఫెసీయులకు 1:3). "విమోచనము" (*apolutrōsis*) అనగా, ఒక ఖైదీని లేక చెరగా పట్టబడినవానిని క్రయధనము చెల్లించుట ద్వారా విడుదల చేయుట యని అర్థము కాదు. విశేషంగా, అది బానిసయై యున్నవానికి సమకూర్చబడిన విడుదల ఫలితమును నొక్కివక్కాణించుచున్నది. బ్రాచర్ మరియు నిడా ఇలా వ్రాయుచున్నారు, "చెరగా పట్టబడిన వారికి స్వతంత్రము చేకూర్చుటకు ఎవరో ఒకరికి విమోచన క్రయధనము చెల్లింపబడుట గూర్చి కొన్ని పర్యాయములు సలహా ఇవ్వబడినట్లుగా, గ్రీకు పదము *apolutrosis* నకు ఇచ్చుట అటువంటి భావము లేదు; అది విడుదల కార్యము యొక్క ఫలితమును నొక్కివక్కాణించుచున్నది."[14]

ఆయన సిలువపై రక్తము చిందించి మరిణించుట ద్వారా (1 పేతురు 1:18, 19), యేసు పాపము నుండి విమోచనము సమకూర్చాడు (రోమీయులకు 6:23). ఆయన కొలొొస్సయులను వారి బానిసత్వము (యోహాను 8:34; రోమీయులకు 6:16), అపరాధ భావము, మరియు పాపము యొక్క శిక్ష నుండి (యోహాను 8:36; గలతీయులకు 5:1) విడిపించాడు. ఆయన తన రక్తము చిందించుట వలననే ఇదంతా సాధ్యమయ్యింది (అపొస్తలుల కార్యములు 20:28). ఎఫ్. ఎఫ్. బ్రూస్ ఇలా వ్రాయుచున్నాడు, "విమోచనము క్రీస్తు వలన ఆయన ప్రజల నిమిత్తము కచ్చితముగా ఒక్కసారే ప్రాప్తమయ్యింది, కానీ వారు విశ్వాసమునుబట్టి ఆయనతో ఏకమగుట ద్వారా అది వారి చేత వ్యక్తిగతముగా పొందును."[15]

కొన్ని అనువాదములలో (KJV; NKJV). "ఆయన రక్తము ద్వారా" అని వ్రాయబడి యున్నది. ఈ భావము కచ్చితమైనదై యుండగా, ప్రాచీన చేతివ్రాత ప్రతులలో సంబంధిత పదజాలము లేదు.

**"పాపక్షమాపణ" (1:14)**

పదునాలుగవ వచనంలో పౌలు పేర్కొనిన చిట్టచివరి ఆశీర్వాదము – విమోచన. **క్షమాపణ** అను పదము "విమోచనము"ను పునరుక్తము చేయుచు దానిలో గల అభిప్రాయమును విశదీకరించుటకు పొందికగా చేర్చబడియున్నది. విమోచనము మరియు క్షమాపణ అనగా పాపము నుండి కలుగజేయబడు ఆధ్యాత్మిక విముక్త, విడుదల, మరియు స్వాతంత్రమై యున్నది. ఈ గొప్ప ఆశీర్వాదములు, క్రీస్తునందున్నవారి కొరకు సమకూర్చబడినవి, యేసు చేసిన విమోచనా కార్యము వలన సాధ్యమైనవి. రక్తము చిందింపబడకుండా, క్షమాపణ లేదు (హెబ్రీయులకు 9:22). పాపములు క్షమింపబడి (మత్తయి 26:28) యేసు రక్తము చేత కడుగబడును (1 యోహాను 1:7; ప్రకటన 1:6). "క్రీస్తుయేసునందు ఆయన మనకు చేసిన ఉపకారము ద్వారా అత్యధికమైన తన కృపామహదైశ్వర్యము చూపున" (ఎఫెసీయులకు 2:6) క్షమాపణ సమకూర్చబడినది. క్షమాపణను సమకూర్చు కృప మానవ ప్రయాసము ద్వారా సంపాదించుకొనబడనేరదు (ఎఫెసీయులకు 2:8, 9). దీనిని పొందుకొనగోరువారందరు యేసునందుండవలెను (ఎఫెసీయులకు 4:32). ఒకడు బాప్తిస్మము ద్వారా క్రీస్తునందుండును (రోమీయులకు 6:3; గలతీయులకు 3:26, 27) మరియు వాడు క్రీస్తునందున్న కృపను, క్షమాపణను పొందుకొనును (2 తిమోతి 2:1).

అది వింతైన విషయంగా కనిపించినప్పటికిని, "క్షమాపణ" (*aphesis*) పౌలు పత్రికలలో ఇచ్చట మాత్రమే మరియు ఒక విధమైన సమానాంతర వాక్యభాగముగా నున్న ఎఫెసీయులకు 1:7లో కనిపించును. ఈ పదమును పౌలు పిసిదియలోని అంతియొకయలో ప్రసంగించినప్పుడు కూడ ఉపయోగించాడని లూకా రచించాడు (అపొస్తలుల కార్యములు 13:38).

ఆయన రక్తము పాపక్షమాపణ నిమిత్తము చిందింపబడుచున్నదని యేసు చేసిన ప్రకటనను (మత్తయి 26:28) ఉల్లేఖించి చెప్పిన సందర్భములో మత్తయి "క్షమాపణ" అను పదమును ఒక్కసారి ఉపయోగించాడు. పాపక్షమాపణ కొరకైన బాప్తిస్మమును యోహాను ప్రబోధించాడని మార్కు రచించాడు (మార్కు 1:4; లూకా 3:3 కూడా చూడుము). పరిశుద్ధాత్మకు వ్యతిరేకముగా పలుకబడు మాటలు ఎన్నటికిని క్షమింపబడవని యేసు ఉపదేశించాడు (మార్కు 3:29). లూకా రచించిన వివరము ప్రకారము, పాపక్షమాపణ ద్వారా రక్షణ కలుగునను జ్ఞానమును యేసు కలుగజేయునని జెకర్యా ప్రవచించాడు (లూకా 1:67, 77). ఆయన చెరలోనున్న వారిని "విడుదల చేయును" మరియు "విడిపించును" అని ప్రవచింపబడిన పాత నిబంధనలోని వాక్యభాగమును యేసు పఠించాడు, పఠించిన దానిని తనకే అన్వయించుకొన్నాడు (లూకా 4:18). పాపక్షమాపణ మొదట యెరూషలేములో ప్రబోధింపబడునని యేసు ఘోషించాడు (లూకా 24:47). "క్షమాపణ" అను పదము యోహాను రచించిన సువార్తలో అగుపించదు. అపొస్తలుల కార్యముల గ్రంథంలో ఉల్లేఖించి చెప్పబడిన ప్రతి ప్రసంగములో పాపక్షమాపణ గూర్చిన ప్రబోధము చేర్చబడి యున్నది (అపొస్తలుల కార్యములు 2:38; 5:31; 10:43; 13:38; 24:47). పాపములు క్షమింపబడునట్లు రక్తము చిందింపబడవలసిన అవసరతను హెబ్రీ పత్రిక నొక్కి వక్కాణించుచున్నది (హెబ్రీయులకు 9:22; 10:18).

1:12బి-14లో సూచింపబడిన ఆరు సత్యములు:

1. నశించినవారు అంధకారములోను, అపవాది అధికారము క్రిందను ఉన్నారు.
2. వారు అంధకారములో నుండి వెలుగులోనికి మార్చబడగలరు.
3. వారి పాపములు క్షమింపబడినప్పుడు, వారు అంధకారము మరియు సాతాను పెత్తనం నుండి విడుదల నొందుదురు.
4. వారు విశ్వసించి, మారుమనస్సునొంది, బాప్తిస్మము పొందుట ద్వారా పాపక్షమాపణ పొందుదురు.
5. ఈ పనులు చేసినప్పుడు, వారు క్రైస్తవులగుదురు మరియు దేవుడు వారిని తన ప్రియ కుమారుని రాజ్యములోనికి చేర్చును.
6. ఈ స్థానచలనము వారిని అంధకార సంబంధమయిన అధికారము నుండి తొలగించి, వెలుగులోనికి తెచ్చును.

పాపక్షమాపణ నిమిత్తమైన బాప్తిస్మము, అంధకారములో కొట్టుమిట్టాడుచు, దేవుని ప్రజలై యుండక, కనికరము చూపింపబడక నశించినవారు విడిపింపబడుటకు సంబంధించిన అంశమై యున్నది. ఇప్పుడు వారు వెలుగు లోనికి తేబడినవారును, దేవుని ప్రజలును, మరియు కనికరము పొందినవారును అగుదురు.

## అదనపు అధ్యయనము కొరకు

**క్రీస్తు రాజ్యము (1:13)**

రాజ్యమునకు సంబంధించినంత వరకు, దావీదు పరిపాలించినట్లుగానే క్రీస్తు దేవుని ప్రజలను పరిపాలించునని యెషయా ప్రవచించాడు (యెషయా 9:6, 7). గబ్రియేలు, మరియకు ప్రత్యక్షమయిన దూత, ఈ వాక్యభాగము గూర్చి సంకేతపూర్వక సమాచారమును తెలియజేయుచు, “ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయనకిచ్చును” అని పలికాడు (లూకా 1:32). పరిపాలకుడు బేత్లెహేము, అనగా దావీదు పట్టణము నుండి వచ్చునని మీకా ప్రవక్త ప్రవచించాడు (మీకా 5:2; లూకా 2:4-5 చూడుము).

నెబుకద్నెజరు స్వప్నములో చూచినది కూడ రాజ్యమునకు సంబంధించిన విషయమై యుండినది, ఆ స్వప్నము యొక్క భావమును దానియేలు వర్ణించాడు. క్రీస్తు రాజ్యము, దేవుని రాజ్యము, రోమా సామ్రాజ్య రాజుల కాలములో స్థాపింపబడునని ఆ స్వప్నము బయలుపర్చినది (దానియేలు 2:31-44). ఈ కాలపట్టికను యూదా ప్రజలు గ్రహించారు గనుక పరలోకరాజ్యము సమీపించియున్నదని (మత్తయి 3:1, 2) ప్రబోధించుచు యోహాను బయలుదేరినప్పుడు “ప్రజలు కనిపెట్టుచు, ఇతడు క్రీస్తయి యుండునేమో అని ... ఆలోచించుకొనుచుండిరి” (లూకా 3:15).

ఇదే సందేశమును బోధించుచూ యేసు ఆయన పరిచర్యను ప్రారంభించాడు (మత్తయి 4:17), “కాలము సంపూర్ణమై యున్నది” అని అయన ప్రకటించాడు (మార్కు 1:15). రాజ్యము వచ్చునని వేచియుండిన కాలము పూర్తయ్యింది, గనుక అది సాఫల్యముగా స్థాపింపబడుట త్వరలో సిద్ధించనై యుండినది. రాజ్యము సమీపించియున్న సంగతికి సంబంధించిన ఇదే సందేశము (లూకా 10:9, 11) ప్రబోధింపబడునట్లు యేసు అపొస్తలులను (మత్తయి 10:5, 7) మరియు డెబ్బది మంది ఇతరులను పంపించాడు. యేసు మాటలాడుచుండినప్పుడు అచ్చట కొందరు రాజ్యము బలముతో వచ్చుట చూచెదరు (మార్కు 9:1). పెంతెకొస్తు దినాన (అపొస్తలుల కార్యములు 2:1-4). పరిశుద్ధాత్మ కుమ్మరింపబడుట ద్వారా (అపొస్తలుల కార్యములు 1:8) ఆ శక్తి దిగివచ్చినది. ఆ సమయంలో యేసు రాజ్యము ఇహమునకు పొడిగింపబడినది గనుక అటుతరువాత “సమీపించి యున్నది” అని బోధింపబడలేదు. దానికి బదులుగా, రాజ్యము ప్రకటింపబడినప్పుడు, ప్రజలు అందులోనికి ప్రవేశించగలుగునట్లు వారు బాప్తిస్మము పొందిరి. (అపొస్తలుల కార్యములు 8:12ను యోహాను 3:3-5తో పోల్చిచూడుము.) ఆ నాటి నుండి, రాజ్యము స్థాపింపబడినదని ఆది అపొస్తలుల సందేశము సూచించినది (అపొస్తలుల కార్యములు 19:8; 20:25; 28:23, 31).

ఆయన తండ్రి కుడిపార్శ్వమునకు ఆరోహణమైనప్పుడు క్రీస్తు పరిపాలన ప్రారంభమయ్యింది (ఎఫెసీయులకు 1:20-23; 1 పేతురు 3:22; దానియేలు 7:13, 14 చూడుము). ఇప్పుడు పరలోకమందును భూమి మీదను సర్వాధికారము ఆయనదే (మత్తయి 28:18), ఏలయనగా పరలోకమందున్న తండ్రి తప్ప, సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచబడి యున్నది (1 కొరింథీయులకు 15:27).

యేసు, రాజకుమారుడొకడు ఆయనకు ప్రతినిధిగా ఉండినవాడు, ఆయన రాజ్యమును

పొందుకొనునట్లు వెళ్లిపోవునని ఉపదేశించుటకు ఒక ఉపమానము చెప్పాడు (లూకా 19:12). ఆయన తన రాజ్యమును పునఃస్థాపించవలెనను ఉద్దేశముతో తిరిగి రావడంలేదు, ఏలయనగా ఆయన తిరిగి రాకమునుపే దానిని పొందియుండును. వారి జీవిత విధానం విషయమై ఆయన పాలితులు ఆయనకు బాధ్యతాయుతమైన లెక్క ఒప్పగింపవలసి యుండును (లూకా 19:13-27). "యుగ సమాప్తమందు" ఆయన తిరిగి వచ్చినప్పుడు లోకమునకు ఆయన తీర్పు తీర్చునని ఇది ఉదాహరణంగా చిత్రీకరించుచున్నది (మత్తయి 13:49; 25:31-46). ఆ సమయంలో ఆయన రాజ్యమును తండ్రికి తిరిగి అప్పగించును (1 కొరింథీయులకు 15:23, 24).

రాజ్యము యింకా రాలేదు, కానీ మున్ముందున్న రాజ్యము యొక్క రుచిని కొలొస్సయులు అనుభవించారను అభిప్రాయమును కొందరు ప్రోత్సాహించుచున్నారు. బ్రూస్ ఇలా వ్రాయుచున్నాడు,

> విశ్వాసులు దేవుని ప్రియ కుమారుని రాజ్యము లోనికి ఇదివరకే తేబడినారని ఆయన రూఢిపర్చును, నిజముగా పొందుకొనబడిన యుగాంతము గూర్చి పౌలు మనకు ఒక ఉదాహరణమిచ్చుచున్నాడు. వారి జీవితములలో దాని సంపూర్ణతతో మున్ముందున్నదని భావింపబడినది వారిలో ఇదివరకే నిజమయ్యింది ... చట్టబద్ధముగా సృజనాత్మకమైనదిగాక నిజమైయున్న అనుభవము గూర్చిన అపేక్ష ద్వారా వారు యిక ముందు బయలుపర్చబడనై యున్న మహిమను వారు ఇచ్చుట పొందియున్నారు. "తేజోవాసులైన పరిశుద్ధుల స్వాస్థ్యము" దాని అనంతమైన ఐశ్వర్యములో యింకను ఆవిర్భావముకాలేదు, కానీ విశ్వాసులు అందుకు తగినవారై యుండునట్లు చేయబడవలసి యుండిన దైవికమైన కార్యము ఇదివరకే చేయబడినది ... . క్రీస్తు చేసిన కార్యము ద్వారా అది ఇదివరకే ఈ లోకము లోనికి వచ్చినది (మత్తయి 12:28; లూకా 11:20 పోల్చిచూడుము); అది ఒక రోజున దాని సమృద్ధియైన మహిమతో నిండనదై ప్రవేశించి క్రీస్తు యొక్క *parousia*ను [రెండవ రాకడను] ప్రవేశపెట్టును.[16]

యేసు రాజ్య స్వభావము మరియు అది స్థాపింపబడు సమయము గూర్చి ఇదొక **అపార్థమైన** గ్రహింపై యున్నది. ఇంతేగాక, అది "లోనికి"/"లోపలకు" అని అర్థమిచ్చు గ్రీకు పదము *eis* యొక్క అనుచితమైన ప్రయోగమైయున్నది గనుక కొలొస్సయులకు 1:13 గూర్చి అనేకమైన ఇతర అనువాదములలో (KJV; NKJV; NIV; NRSV కలుపుకొని) ఇదే విధంగా అనువదింపబడనది. ఆయన రాజ్యము ఒక వర్తమానకాల వాస్తవమయ్యింది - కొలొస్సయులు అందులోనికి మార్చబడినారను వాస్తవమునుబట్టి ఇది గమనింపబడుచున్నది. యేసు యెడల విశ్వసనీయమై యున్నవారు ఆయన తిరిగి వచ్చు పర్యంతము ఆయన రాజ్యములో కొనసాగుదురు. యేసు రాజ్యములో క్రైస్తవులు ఇప్పుడు యాజకులై యున్నారు (ప్రకటన 1:6; 5:9, 10). వారు తేజోవాసులైన పరిశుద్ధుల స్వాస్థ్యములో, యికముందు ప్రవేశింపనైయున్న స్వాస్థ్యములో, పాలుపంపులు కలిగియుండుటకు వారు అర్హులై యున్నారు.

# అన్వయము

**సహోదరుల కొరకు పౌలు చేయుచున్న ప్రార్థన (1:9–11)**

సహోదరులు సంపూర్ణ జ్ఞానముగలవారు కావలెననునది పౌలు చేసిన మనవులలో ఒకటై యున్నది (1:9–12). మనము ఆధ్యాత్మిక జ్ఞానము మరియు గ్రహింపు కొరకు వెదకుచుందుము, ఇవి దేవుడు బయలుపర్చిన ఆయన వాక్యములో మాత్రమే లభించును. ప్రస్తుత ప్రపంచ సమాచార యుగములో, కంప్యూటర్లు మరియు మాధ్యమములు అందజేయుచున్న ఆలోచనలు మనుష్యులకు అందుబాటులో ఉన్నవి, అయితే ఇవి దేవుని పిల్లలకు అహితమైనవై యుండగలవు. గనుక వారు లౌకికమైన ఆకర్షణలకు బదులుగా దేవుని విషయమైన జ్ఞానము మరియు గ్రహింపుతో, ఆయన వాక్యముతోను నీతితోను నింపబడునట్లు క్రైస్తవులు ఒకరి కొరకు మరొకరు ప్రార్థించుచుండవలెను.

తన తోటి విశ్వాసులు తగినట్లు నడుచుకొనవలెనని పౌలు చేసిన మరొక మనవియై యున్నది (1:11). తెలివి కొరకు మాత్రమే తెలిసికొని యుండుట దేవుని దృష్టికి అది సరిపోదు. ఇతరులకు మంచి చేయవలెనని ఎరిగి యుండియు చేయనివారు పాపము చేయుచున్నవారగుదురు (యాకోబు 4:17). అన్వయింపబడని తెలివికి అర్థమేమున్నది? మోటారు వాహనములను నడిపించుటలో పాటించవలసిన భద్రతా జాగ్రత్తలు ఎరిగియుండియు వాటిని ఆచరణాత్మకముగా ఆచరింపకపోవుట వలన మోటారు వాహన చోదకులు ప్రజలను గాయపర్చుచు కొన్ని పర్యాయములు వారి ప్రాణాలు సహితము తీయుచున్నారు. మనము కలిగియున్న ఆధ్యాత్మిక జ్ఞానము మన అనుదిన జీవితములకు అవసరమైయున్న నిర్దేశనము లిచ్చుచుండవలెను, అప్పుడు మనము దేవునికి ప్రీతికరమగు విషయములను అభ్యసించుచు మనము చేయు ప్రతి పని అది మంచిదైయుండునట్లు సఫలీకృతులమగుచుందుము.

సహోదరులు బలపర్చబడవలెనని కూడ పౌలు ప్రార్థించాడు (1:9–12). ఒక చిన్న పిల్లవాడు బరువైన ఒక కుర్చీని కదిలించుటకు ప్రయత్నించుచుండెను కానీ వాని చేత కాలేదు. దీనంతటిని గమనించుచుండిన తండ్రి, "కుమారుడా, నేను నీకు సహాయంచేస్తాను" అన్నాడు. సహాయం చేసాడు గనుక ఇద్దరూ కలిసి ఆ కుర్చీని పిల్లవాడు ఆశించిన చోటికి చేర్చగలిగారు. ఇదే విధంగా, మనము దేవుని బలముపై ఆధారపడుదుము. ఏనుగు సహాయంతో ఊగిసలాడుచుండిన ఒక వంతెనను దాటి అవతలి ఒడ్డుకు చేరిన ఒక చిట్టెలుక, "మనమిద్దరము నిజముగా ఆ వంతెనను ఎలా ఊగించేసాము కదా!" అని అన్నది. అలాగే మన ద్వారా ఆయన చేయునట్లు మనము ఆయనను అనుమతించినట్లయితే మనము క్రీస్తు కొరకు ఎన్నో గొప్ప కార్యములు సాధించగలము (ఫిలిప్పీయులకు 2:13).

పౌలు దృష్టిలో అతడు దేవుని కొరకు గొప్ప కార్యములు చేయవలెనని ఆరాటపడుచుండిన ఒక దౌర్బల్యుడై యుండెను. అందుచేతనే, "నేనెప్పుడు బలహీనుడనో అప్పుడే బలవంతుడను" అని ఆయన వ్రాసాడు (2 కొరింథీయులకు 12:10). ఇది వాస్తవమై యుండినది ఏలయనగా తన సొంత బలహీనతను గ్రహించుట వలన పౌలు దేవుని సహాయము కొరకు వెదకాడు. గనుక "నన్ను బలపర్చువానియందే నేను సమస్తమును చేయగలను" అని రచించాడు (ఫిలిప్పీయులకు 4:13). క్రైస్తవ ప్రయాసము ఒక ప్రక్క అంతా *"మనమే"* కాదు, సరికదా

మరొక ప్రక్క అంతా *"దేవుడే"* కూడా కాదు. అది సహకార సముద్యమమై యున్నది. "మేము దేవుని జతపనివారమై యున్నాము" (1 కొరింథీయులకు 3:9).

పై అంశములతో పాటు, సహోదరులు దీర్ఘశాంతముతో కూడిన స్థిరబుద్ధి కలిగియుండవలెనని కూడ పౌలు ప్రార్థించాడు (1:9-12). బయట ఎండ ఎక్కువగా ఉండిన ఒక రోజున, తోటలోని కలుపు మొక్కలను పెరికివేసినట్లయితే వారికి తగినకూలీ ఇవ్వబడునని ఇద్దరు బాలురకు చెప్పబడినది. భరించరాని వేడిలో వారు తోటలో కొంతసేపు మాత్రమే పనిచేసి, ఒళ్లు చల్లబర్చుకొనడమే మంచిదని సమీపంలోని కొలనులో ఈత కొట్టుటకు వెళ్లారు. అయితే, వారికి ఒప్పజెప్పబడిన పని నమ్మకంగా పూర్తిచేయలేదు. వారు దీర్ఘశాంతముతో స్థిరబుద్ధిలేనివారైనందున, ఇవ్వబడునని చెప్పబడిన కూలీ ఇవ్వబడలేదు. దీర్ఘశాంతముతో స్థిరబుద్ధికలిగియుండుట అనగా, మన నుండి అపేక్షింపబడు పనులను నమ్మకముగా - అది ఎంత కష్టమైనప్పటికిని - చేయుటకు కొనసాగుచుండుటయై యున్నది. శోధనలు మరియు బాధల మూలమున రాజ్యములో కొందరు ఎలా విఫలులౌతారో యేసు తెలియజెప్పాడు (మార్కు 4:17-19).

దేవుని పిల్లలమైన మనము ప్రోత్సాహింపబడవలసినవారమై యున్నాము. మనము కూడ, ఆధ్యాత్మిక జ్ఞానముతో ఆశీర్వదింపబడి, యుక్తముగా నడుచుకొనుచు, దేవుని బలముతో బలపర్చబడుచు, మన విశ్వాస విషయములోను ఆయనతో కూడ మనము చేయు ప్రయాణములోను దీర్ఘశాంతముతో కూడిన స్థిరమైన బుద్ధిగలవారమై యుందుముగాక.

**ఆధ్యాత్మిక అవసరముల కొరకైన ప్రార్థన (1:9)**

పౌలు కొలొస్సయుల ఆధ్యాత్మిక అవసరములు తీర్చబడవలెనని వారి కొరకు ప్రార్థించాడు. ఈ అవసరములలో తెలివి, జ్ఞానము, మరియు గ్రహింపు మొ॥ అంశములుండినవి. వారు దేవుని యెదుట తగినట్లుగా నడుచుకొనుచు ప్రతి సత్కార్యములో బహుగా ఫలించునట్లు ఒకదానితో మరొకటి సన్నిహిత సంబంధముండిన ఈ మూడు లక్షణములు వారు కలిగియుండవలెనని ఆయన ఆశించాడు. ఈ విధంగా వారు దేవుని విషయమైన జ్ఞానములో అభివృద్ధి చెందుచు మహిమాన్వితమైన ఆయన బలముతో బలపర్చబడుచు, దీర్ఘశాంతము, సహనము మరియు సంతోషముగలవారగుదురు.

తెలివి, జ్ఞానము, మరియు గ్రహింపు - ఈ మూటింటికిని సమష్టిగా సంబంధించిన స్వభావములు ఎన్నో ఉన్నవి. తెలివి, జ్ఞానము మరియు గ్రహింపును గూర్చిన హామీ ఇవ్వదు, కానీ తెలివి లేకుండా ఏ ఒక్కడును దేనిని గ్రహించలేడు లేదా జ్ఞానయుక్తముగా మెలగలేడు.

(1) దేవుడు తన మనస్సును మాటల ద్వారా బయలుపర్చుట వలన దేవుని చిత్తమును గూర్చిన జ్ఞానం కలుగును.

> ఒక మనుష్యుని సంగతులు అతనిలోనున్న మనుష్యాత్మకే గాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును? అలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి ఎవనికిని తెలియవు. దేవునివలన మనకు దయచేయబడినవాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్దనుండి వచ్చు ఆత్మను పొందియున్నాము. మనుష్యజ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము (1 కొరింథీయులకు 2:11-13).

(2) తెలివిని సరైన విధంగా సద్వినియోగము చేసికొనుటకు గల సామర్థ్యము జ్ఞానమనబడును. దేవుడు వారికి జ్ఞానము ననుగ్రహించునట్లు క్రైస్తవులు ఆయనకు మొరపెట్టవలసి యున్నది (యాకోబు 1:5, 6). సరైన విన్నపము చేసిన వానికి, సొలొమోను ఒక చక్కని ఉదాహరణమై యున్నాడు. ఇశ్రాయేలు ప్రజలను ఎలా పరిపాలించాలో అతనికి తెలియదని సొలొమోను అంగీకరించాడు, గనుక దేవుడతనికి గ్రహింపు మరియు వివేచనను అనుగ్రహించవలెనని అతడు దేవునికి విన్నవించుకొన్నాడు. సొలొమోను దీర్ఘాయుష్షు కొరకుగాని, సిరిసంపదల కొరకు గాని, లేదా తన శత్రువులపై విజయము కొరకుగాని అడుగలేదు గనుకనే, జ్ఞానము మరియు వివేచనగల హృదయమును దేవుడతనికి వాగ్దానం చేసాడు (1 రాజులు 3:12).

వర్తమానకాల యుగమునకు అవసరమైన జ్ఞానము నిమిత్తము దేవుడు యేసును సమకూర్చాడు (1 కొరింథీయులకు 1:31; కొలొస్సయులకు 2:3). మానవ జ్ఞానము ద్వారా మనము దేవుని నెరుగజాలము (1 కొరింథీయులకు 1:21). పౌలు వ్రాసిన సత్యములు తండ్రి అతనికి అనుగ్రహించిన జ్ఞానము చొప్పున లిఖింపబడినవి (2 పేతురు 3:15).

(3) అసలుసిసలుగా అన్వయింపబడు తెలివి మరియు జ్ఞానము మూలమున గ్రహింపు కలుగును, ఇది మనము దేవునితో కలిగియుండు సత్సంబంధములో ముఖ్యమైన విషయము.

ఇశ్రాయేలు గూర్చి యెషయా గ్రంథంలో వ్రాయబడిన విషయమును (యెషయా 6:9, 10) యేసు తన సొంత తరమునకు అన్వయించాడు. గ్రహించకుండునట్లు వారి కన్నులను మరియు చెవులను వారు మూసుకొన్నారు; తత్ఫలితంగా వారు క్షమింపబడునట్లు దేవుని యొద్దకు రాలేకపోయారు (మార్కు 4:12). పౌలు ఈ వాక్యభావమును రోమా పట్టణంలోని యూదుల హృదయకాఠిన్యమునుబట్టి వారి నుద్దేశించుచు ఉల్లేఖించి చెప్పాడు (అపొస్తలుల కార్యములు 28:26, 27). వారు దేవుని విషయమైన నీతి గూర్చి అజ్ఞానులై యుండుటనుబట్టి యూదులలో అనేకులు రక్షింపబడలేకపోయారు (రోమీయులకు 10:1-3).

పౌలు అన్యజనుల గూర్చి కూడ పేర్కొన్నాడు. నిరర్థకమైన వారి మనస్సులనుబట్టి, వారు స్పష్టంగా గ్రహించలేకుండిరి, తత్ఫలితంగా వారు క్రీస్తునందలి జీవితములో నుండి మినహాయింపబడిరి. వారిలో నెలకొని యుండిన అజ్ఞానము మరియు వారి హృదయ కాఠిన్యమే ఇందుకు కారణమయినవి (ఎఫెసీయులకు 4:17, 18).

లేఖనములను గ్రహించగలుగుటకు కొన్ని పర్యాయములు మనకు ఇతరుల సహాయము అవసరమగును. ఆయన పునరుత్థానుడైన తరువాత, అపొస్తలులు ఆయనను గూర్చిన ప్రవచనములను గ్రహించగలుగునట్లు యేసు వారికి లేఖనములను విశదంగా వివరించాడు (లూకా 24:45). యేసును గూర్చి యెషయా రచించిన ప్రవచనమును (యెషయా 53) పఠించుచుండిన ఐతియొఫియుడైన అధికారి దానిని అర్థంచేసికొనుటకు సహాయము వెదుకుచుండెను (అపొస్తలుల కార్యములు 8:30-33).

మనము దేవుని చిత్తమును గ్రహించుటకు వివేచనగలవారమై యుండవలెను (ఎఫెసీయులకు 5:17). మనము లేఖనములను గ్రహించునట్లు మనకు సహాయము చేయుటకు ఈ రోజుల్లో ప్రేరేపింపబడినవారు అందుబాటులో లేరు. మనము దేవుని బయల్పాటును గ్రహించగలుగునట్లు మన కొరకు క్రొత్త నిబంధన వ్రాయబడినది (2 కొరింథీయులకు 1:13;

ఎఫెసీయులకు 3:3–5).

లేఖనములలోని కొన్ని భాగములు మిగిలినవి అర్థమైనంత సులభంగా అర్థంకావు. పౌలు రచనలలో కొన్ని గ్రహించుటకు సులభంగాలేవని పేతురు వ్రాసాడు (2 పేతురు 3:16). లేఖనములను అధ్యయనము చేయునప్పుడు తలెత్తు తప్పుడర్థముల గూర్చి తగు జాగ్రత్త వహించనివారిని యేసు ఎదుర్కొనవలసివచ్చిన యూదులవంటివారై యుందురు. వారు లేఖనములనుగాని దేవుని శక్తినిగాని అర్థంచేసికొనననందువలన పొరబడుచుండిరని యేసు వారికి తెలియజెప్పాడు (మత్తయి 22:29).

క్షమాపణ పొందుకొనుటకు గ్రహింపు అత్యావశ్యకమైనది. "మంచి నేలను విత్తబడినవాడు, వాక్యము విని గ్రహించువాడు; అట్టివారు సఫలులై యొకడు నూరంతలుగాను ఒకడు అరువదంతలుగాను, ఒకడు ముప్పదంతులుగాను ఫలించును" అని యేసు విత్తువాని గూర్చిన ఉపమానములో సెలవిచ్చాడు (మత్తయి 13:23). ఒకడు వాక్యమును అర్థంచేసికొనకుండుటనుబట్టి, దుష్టుడు వాని హృదయములో నుండి వాక్యమును ఎత్తికొనిపోవునట్లు వానికి తావిచ్చును, గనుక వాడు రక్షింపబడక నశించును (మత్తయి 13:19).

దేవుడు ప్రజలకు తెలివి, జ్ఞానము, మరియు గ్రహింపు అవసరమై యున్నవి. మనము వీటి కొరకు సరైన చోట, అనగా యేసునందు వెదకవలెను ఏలయనగా బుద్ధి జ్ఞానముల సర్వసంపదలు ఆయనయందే గుప్తములై యున్నవి.

**దేవునికి తగినట్టుగా నడుచుకొనుట (1:10)**

క్రైస్తవులు దేవునికి తగినట్టుగా నడుచుకొనుట, బహుగా పలించుచు, ఆయనయందు బలపర్చబడునట్లు తెలివిని, జ్ఞానమును, మరియు గ్రహింపును ప్రాప్తించుకొనవలెను.

(1) *దేవుని పిల్లలు ఆయనను సంతోషపెట్టునట్లు దేవునికి తగినట్టుగా నడుచుకొనవలెను.* క్రైస్తవులు నడుచుకొనవలసిన విధానమును లేఖనములు తేటతెల్లముగా తెలియజెప్పుచున్నవి:

- పగటివేళ నడిచినట్లుగా (యోహాను 11:9).
- నూతన జీవముపొందినవారముగా (రోమీయులకు 6:4).
- విశ్వాసము వలన (2 కొరింథీయులకు 5:6).
- పిలువబడిన క్రైస్తవ పిలుపునకు తగినట్లుగా (ఎఫెసీయులకు 4:3).
- సత్క్రియలలో (ఎఫెసీయులకు 2:10).
- వెలుగులో (1 యోహాను 1:7).
- యేసు నడుచుకొనిన విధంగా (1 యోహాను 2:6).
- ఆయన ఆజ్ఞల ప్రకారము (2 యోహాను 6).

మనము నడుచుకొనకూడని విధమును కూడ లేఖనములు తెలియజెప్పుచున్నవి:

- దుష్టుల ఆలోచన చొప్పున (కీర్తనలు 1:1).
- రాత్రివేళ లేక అంధకారములో (యోహాను 11:10; 12:35; 1 యోహాను 1:6).

- శరీరము ననుసరించుచు (రోమీయులకు 8:3-4; 2 కొరింథీయులకు 10:2).
- ఈ ప్రపంచధర్మము చొప్పున (ఎఫెసీయులకు 2:2).
- అన్యజనులు నడుచుకొనునట్లు (ఎఫెసీయులకు 4:17).
- అనైతిక అభ్యాసములను అనుసరించుచు (కొలొస్సయులకు 3:5-10).

మనము ఎక్కడ మరియు ఎలా నడుచుకొనుచున్నామో చూచుకొనుటకు జాగ్రత్తపరులమై యుండవలెను. ప్రతి ఒక్క బాట ఒక గమ్యస్థానానికి చేర్చుతుంది. ఇరుకైనది మరియు సంకుచితమైన ద్వారము జీవమునకు నడిపించును, కానీ వెడల్పు మరియు విశాలముగానున్న మార్గము నాశనమునకు దారితీయును (మత్తయి 7:13, 14).

(2) *క్రైస్తవులు ఫలించవలెను.* చెట్టు అది ఫలించవలసిన ఫలించనట్లయితే దానికి విలువేమీ ఉండదు. ఫలించవలసియుండిన అంజూరపు చెట్టు ఫలించలేదు గనుక అది ఎండిపోవునట్లు యేసు దానిని శపించాడు (మత్తయి 21:19).

ఆయన నిజమైన ద్రాక్షావల్లి యనియు మనము, ఆయన అనుచరులము, తీగెలమనియు యేసు ఉపదేశించాడు. ఫలించని ప్రతి తీగెను ఆయన తీసి బయట పారవేయును, కానీ మనము ఆయనయందు నిలిచియున్నట్లయితే, మనము బహుగా ఫలించుదుము, ఏలయనగా ఆయనకు వేరుగా ఉండి మనమేమియును చేయలేము (యోహాను 15:1-6). మనము బహుగా ఫలించుట వలన తండ్రిని మహిమపరచుదుము, ఎందుకనగా మనము నియామకము చేయబడినది ఇందుకొరకే (యోహాను 15:8, 16). మనము "దేవుని కొరకు ఫలమును ఫలించుట" వైవాహిక సంబంధము వలెనే, యేసుతో కూడ అంటుకట్టబడినవారమై యుండుటలో గల ఉద్దేశమై యున్నది (రోమీయులకు 7:4).

క్రైస్తవుల ఫలించగల రెండు విధములైన ఫలములను క్రొత్త నిబంధన పేర్కొనుచున్నది. మొదటిదిగా, "ఆత్మ ఫలము" (గలతీయులకు 5:22) అని పిలువబడు ఆధ్యాత్మిక సద్గుణములను మనము కలిగియుండవలెను, వీటిని మనము మన విశ్వాసమునకు చేర్చుట ద్వారా అభివృద్ధి చేసికొనవలెను (2 పేతురు 1:5-7). ఆయనను ప్రేమించువారు ఈ సద్గుణములను, "నీతియను సమాధానకరమైన ఫలము"ను (హెబ్రీయులకు 12:11బి; ఫిలిప్పీయులకు 1:9-11 చూడుము) సంతరించుకొనునట్లు దేవుడు వారిని సిద్ధపర్చును.

నశించినవారైయుండి, క్రీస్తు నొద్దకు నడిపింపబడినవారు రెండవ ఫలమునకు ప్రతినిధులై యున్నారు. ఆత్మలు అను కోతకోయువారు "నిత్యజీవార్థమైన ఫలము"ను సమకూర్చుచున్నారని యేసు ఆయన అనుచరులతో చెప్పాడు (యోహాను 4:36). "నేను ఇతరులైన అన్యజనులలో ఫలము పొందినట్లు మీలో కూడ ఫలమేదైనను పొందవలెనని ... రోమాలోని మీకును సువార్త ప్రకటించుటకు సిద్ధముగా ఉన్నాను" అని వ్రాయుట ద్వారా, ఆయన రోమా పట్టణమునకు వెళ్లవలెనని తన మనస్సులో ఉండిన బలమైన కోరికను పౌలు బయటికి ప్రకటించాడు (రోమీయులకు 1:13, 15). ఇతరులను క్రీస్తు నొద్దకు తీసికొని వచ్చు ప్రక్రియను పౌలు "ఫల సాధనము"గా పరిగణించాడు (ఫిలిప్పీయులకు 1:22).

మనము ఆయన కొరకు బహుగా ఫలించునట్లు యేసు మనలను ఆయనతో ఐక్యపర్చాడు. ఈ విషయంలో మనము ఆయనను ఒక విఫలుని చేసినట్లయితే, ఆయన మనలను రక్షించుటలో గల ఉద్దేశమును మనము నెరవేర్చనివారమౌదుము.

(3) *క్రైస్తవులు బలపర్చబడవలెను.* భౌతిక జీవితము సరైన ఆహారము మరియు వ్యాయామము ద్వారా బలపర్చబడును. ఇదే నియమము క్రైస్తవ జీవితమునకు సహితము వర్తించును. వారు దాని చేత బలముగా ఎదుగునట్లు క్రైస్తవులు దేవుని వాక్యమను పాలను అపేక్షింపవలెను (1 పేతురు 2:2-3). ఆధ్యాత్మిక జీవితమును బహుగా బలపర్చునది దేవుని వాక్యమే (మత్తయి 4:4).

తండ్రి మరియు యేసు సహాయము ద్వారా ప్రత్యేకమైన ఆధ్యాత్మిక బలము కలుగును (2 థెస్సలొనీకయులకు 2:16, 17; 3:3; 1 పేతురు 4:11; 5:10). యేసు లేకుండా మనము "ఏమియు చేయలేము" (యోహాను 15:5). దేవునివాక్యము, తోటి క్రైస్తవుల పరిచర్య (లూకా 22:32; అపొస్తలుల కార్యములు 15:32), మరియు మన అంతరంగ పురుషుడు బలపర్చబడునట్లు సహాయము చేయు పరిశుద్ధాత్మ (ఎఫెసీయులకు 3:16) ద్వారా ఆయన మనకు సహాయమును సమకూర్చాడు. క్రైస్తవులకు లోకములో ఉన్నవాని కంటే అత్యధిక బలమున్నది (1 యోహాను 4:4).

యేసు అతి గొప్ప పరీక్షను ఎదుర్కొనుచుండిన సమయంలో ఆయనకు సహితము సహాయము అవసరమయ్యింది. మున్ముందు ఆయన ఎదుర్కొననై యుండిన ఆవేదన, తృణీకారము, మరియు సిలువ శ్రమనుబట్టి, ఆ గిన్నె ఆయన యొద్ద నుండి తొలగింపబడవలెనని తండ్రికి విన్నవించుకొన్నాడు. యేసు చేసిన మనవి అనుగ్రహింపబడనప్పటికిని, పరలోకము నుండి వచ్చిన దూత ఆయనకు పరిచారము చేయుచు ఆయనను బలపర్చాడు (లూకా 22:42, 43). మనము పరీక్షా సమయములను ఎదుర్కొన్నప్పుడు మరియు మనకు కలుగు గొప్ప శోధనలను జయించుటకు మనకు కూడ సహాయము అవసరమౌతుంది. ఆయనను తన పరిచర్యలో బలపర్చుటకును రోమా పట్టణంలో ఎదుర్కొన్న పరీక్షా సమయంలో తోడ్పడుటకును ఆయనకు అనుగ్రహింపబడిన క్రీస్తు సహాయమును పౌలు గుర్తించాడు (1 తిమోతి 1:12; 2 తిమోతి 1:17). యేసు పౌలు శరీరములో ఒక ముల్లును ఉంచాడు, కానీ పౌలును బలపర్చునట్లు ఆయన ఈ అపొస్తలుని బలహీనత ద్వారా తన ఉద్దేశములను నెరవేర్చుకొన్నాడు (2 కొరింథీయులకు 12:9, 10).

దేవుని మహిమాన్వితమైన శక్తిగలబలము చొప్పున బలపర్చబడినందు వలన కలుగు ఫలితమేమనగా, క్రైస్తవులు స్థిరబుద్ధితో కూడిన దీర్ఘశాంతము, ఓర్పు, మరియు ఆనందముగలవారై యుందురు. ఈ లక్షణములు కలిగియున్నవారు సంపూర్ణము మరియు సంతృప్తికరమునైన జీవితములు కలిగియుందురు.

**దేవుని సంతోషపెట్టు నడక (1:10)**

క్రైస్తవులు పాపము చేసినప్పుడు పశ్చాత్తాపపడి మారుమనుస్సు నొందకపోవుట ద్వారా, వారు దేవుని స్వభావమును ప్రతిబింబించరు లేక ప్రభువుకు తగినట్టు నడుచుకొనరు. ఒక ఆధ్యాత్మిక నాయకుడు తన కుమారునికి లేక కుమార్తెకు, ఎంతో ప్రేమపూర్వకంగా వాని/ఆమె దైనందిన జీవితమునకు అవసరమైన నిర్దేశనములను ఇచ్చినప్పటికిని, వాడు/ఆమె విచక్షణారహితంగా విచ్చలవిడిగా జీవించుచున్నట్లయితే, వారు దైవభక్తిగల ఆ తండ్రికి తగినట్టుగా నడుచుకొనుట లేదని స్పష్టముగా తెలియును. అలాగే వారు ఆయన పిల్లలని ఆయన వారిని సంబోధించుటకు దేవుడు సంతోషించుచు (2 కొరింథీయులకు

6:16-18; 1 యోహాను 3:1) ఆయన వారి దేవుడని అనిపించుకొనుటకు వారిని గూర్చి సిగ్గుపడకుండునట్లు (హెబ్రీయులకు 11:16) క్రైస్తవులు జీవించవలసినవారై యున్నారు. ఇందుకు భిన్నముగా ప్రవర్తించు క్రైస్తవులు దేవునిని దూషణపాలు చేయుచు (రోమీయులకు 2:23, 24), ఇంత గొప్ప పరలోక పరిశుద్ధ తండ్రికి అయోగ్యులైన పిల్లలగుదురు.

**ప్రభువునందలి బలము (1:11)**

ఒక క్రైస్తవుడు బలవంతుడై యున్నాడంటే ఆ బలములో దేవుని బలము మాత్రమే కాదు, కానీ వాని సొంత బలము కూడా కలిసియుండును. మన బలహీనతలలో పరిశుద్ధాత్మ మనకు సహాయము చేయును, కానీ మనము చేయవలసిన దానిని మనము తప్పక చేయవలెను. సమస్తమును దేవుడే చేసాడు లేదా సమస్తమును తనంతట తానే చేసాడని పౌలు చెప్పలేదు. "నన్ను బలపర్చువానియందే నేను సమస్తమును చేయగలను" అని చెప్పాడు (ఫిలిప్పీయులకు 4:13). పౌలు పనిచేయుచుండినప్పుడు, దేవుడు ఆయన ద్వారా పనిచేయుచుండెను. ఆయన సహాయము కొరకు మనము ఆయన మీద ఆధారపడుచు, దేవుని కొరకు మనము చేయగలిగినది మరియు చేయవలసినది మనము చేయవలెను, "తన దయాసంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధికలుగజేయువాడు దేవుడే" అనియు (ఫిలిప్పీయులకు 2:13) మరియు "కాబట్టి వృద్ధి కలుగజేయు దేవునిలోనేగాని, నాటువానిలోనైనను నీళ్లుపోయువారిలోనైనను ఏమియు లేదు" (1 కొరింథీయులకు 3:7) అనియు పౌలు రచించాడు.

**యేసు ద్వారా అర్హులమగుట (1:12-14)**

స్వాస్థ్యమునకు ఈ సహోదరులు పాలివారుగా పరిగణింపబడుటనుబట్టి పౌలు కృతజ్ఞత తెలియజేసికొనుచున్నాడు (వచనాలు 9-12). వైద్యులు, దంతవైద్యులు, న్యాయవాదులు, బడిపంతుళ్లు, మరియు అనేకమైన ఇతర వృత్తులకు సంబంధించినవారు వారి వృత్తులను అభ్యసించుటకు అర్హులని ఎంచబడి అనుమతించబడక మునుపు నిర్దిష్టమైన పాఠ్యాంశములను పూర్తిచేయవలసిన అవసరమున్నది. ఈ యోగ్యతలు వ్యక్తిగత సాధన ద్వారా లభించును, అయితే పరలోక సంబంధమైన స్వాస్థ్యమును సంపాదించుకొనుటకు ఇదే నియమము వర్తించదు. దేవుడు మన నుండి కోరుచున్నదెల్లా సరైన ప్రతిస్పందనలు ప్రదర్శించు నమ్మకమును మనము ఆయన యందుంచుటయే (హెబ్రీయులకు 5:8-10; 11:6). మన వ్యక్తిగత యోగ్యతనుబట్టి కాదు, కానీ యేసు సాధించిన సత్క్రియ ద్వారా తండ్రి మన యోగ్యతను సాధ్యం చేసాడు (ఎఫెసీయులకు 2:8, 9).

యేసు రాజ్యము లోనికి మార్చబడినవారు, స్వాస్థ్యము నిమిత్తము తండ్రి చేత అర్హులుగా చేయబడినవారై యున్నారు (1:13). క్రైస్తవులు ద్వంద్వ పౌరసత్వము కలిగియున్నారు: మనము లోకములో ఉన్నాము కానీ లోకసంబంధులముకాము (యోహాను 17:11-18). మనకున్న రెండు స్వదేశములలో, శాశ్వతమును, పరలోకసంబంధమునైన దేవుని రాజ్యము అత్యంత ప్రాముఖ్యమైనదై యున్నది: "మన పౌరస్థితి పరలోకమునందున్నది, అక్కడ నుండి ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము, కనిపెట్టుకొనియున్నాము" (ఫిలిప్పీయులకు 3:20). ఈ హేతువునుబట్టియే, మనము ఆధ్యాత్మిక రాజ్యమునకు సంబంధించిన ప్రియమైన పిల్లలవలె జీవించవలసి యున్నది. పేతురు ఇలా వ్రాయుచున్నాడు,

అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజకసమూహమును, పరిశద్ధజనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు. ఒకప్పుడు ప్రజగా ఉండక యిప్పుడు దేవుని ప్రజయైతిరి, ఒకప్పుడు కనికరింపబడక యిప్పుడు కనికరింపబడినవారైతిరి (1 పేతురు 2:9, 10).

ఈ జీవితమును వదిలిపెట్టిన తరువాత, విశ్వాసులైన క్రైస్తవులు శాశ్వత గృహమునకు, మనమిదివరకే పౌరులమై యున్న పరలోక సంబంధమైన రాజ్యము లోనికి వెళ్లుదురు. ప్రస్తుత కాలమందు, మన ఆధ్యాత్మిక స్వదేశమునకు సుదూరములో ఉన్న “పరదేశలము మరియు యాత్రికుల” వలె, మనము “శరీరాశలను విసర్జింపవలసినవారమై యున్నాము” (1 పేతురు 2:11).

కొలొస్సయులు వారి పాపముల నుండి తమ్మునుతాము పవిత్రము చేసికొనలేదని పౌలు అర్థంచేసికొన్నాడు; వారికి అవసరమై యుండిన క్షమాపణను యేసు సమకూర్చాడు (కొలొస్సయులకు 1:14). యేసు మనలను ఆయన వాక్యము ద్వారా పవిత్రులనుగా చేయును. ఈ పవిత్రీకరణమును మరియు క్షమాపణను పొందునట్లు, మనము ఆయన “యందు” ఉండవలెను. మనము క్షమాపణ పొందియున్నవారమును. ప్రయోజనకరమైనవారమును, ఆయన నిమిత్తము సృజింపబడినవారమై యుండునట్లు మనము క్రీస్తుతో కలిగియున్న సంబంధములో కొనసాగుచుండవలెను.

**తేజోమయమైన మన స్వాస్థ్యము (1:12-14)**

క్రైస్తవులకొరకైన తేజోమయమైన స్వాస్థ్యములో, ప్రస్తుత కాలమందలి జీవితమునందు క్రీస్తు వెలుగులో నుండుటయు, ఈ జీవితము ముగింపైన తదుపరి పరలోకమున్నదను అపేక్ష కలిగియుండుటయు చేరియున్నవి (1 పేతురు 1:3, 4). అంధకారసంబంధమైన అధికారములోనుండి మనలను విడిపించి ఆయన ప్రియతమ కుమారుని రాజ్యనివాసులనుగా చేయుట ద్వారా ఇటువంటి ఆశీర్వాదములకు మనలను అర్హులనుగా చేసినది దేవుడే (కొలొస్సయులకు 1:13). స్వాస్థ్యమనునది సాధారణంగా యోగ్యతనుబట్టి సంక్రమించు ఏదో ఒక విషయం కాదు లేక ఒకరు సంపాదించుకొను వస్తువూ కాదు, కానీ ఒకరి బిడ్డయైయున్నందునుబట్టి అది ఇవ్వబడును. ఈ ప్రమాణము ప్రకారము పరలోకమును స్వాస్థ్యముగా పొందువారు దేవుని పిల్లలై యున్నారు (గలతీయులకు 4:7), వారు విశ్వాసము మరియు బాప్తిస్మము ద్వారా ఆయన పిల్లలైనవారై యున్నారు (గలతీయులకు 3:26, 27).

(1) కొలొస్సయులను అంధకార సంబంధమయిన అధికారములో నుండి విడుదల చేసి వారిని క్రీస్తు రాజ్యము లోనికి మార్చినది దేవుడే అని కొలొస్సయులకు 1:13, 14 వచనములు నివేదించుచున్నవి. కొలొస్సయులు తమ్మునుతామే విడిపించుకొనలేదు. సాతాను, అంధకార సంబంధమయిన లోకనాథుని కోరల నుండి ప్రజలను తప్పించి కాపాడగలవాడు ఆయన ఒక్కడు మాత్రమే.

(2) అంధకార సంబంధమయిన అధికారము, సాతాను ప్రపంచము, దుష్టుల లోకములో నుండి క్రైస్తవులు విడిపింపబడియున్నారు (1 యోహాను 5:19). వారు అంధకార సంబంధమైన క్రియలు విసర్జింపవలెను (రోమీయులకు 13:12) అట్టి క్రియలలో

పాల్గొనుటకు నిరాకరించవలెను (2 కొరింథీయులకు 6:14బి; ఎఫెసీయులకు 5:11, 12). "మీరు పూర్వమందు చీకటియై యుంటిరి, ఇప్పుడైతే ప్రభువునందు వెలుగై యున్నారు" అని పౌలు రచించాడు (ఎఫెసీయులకు 5:8); వారు రాత్రికిని చీకటికిని సంబంధించినవారై యుండిరి కానీ ఇప్పుడు "వెలుగు కుమారులును పగలు కుమారులునై" యున్నారు (1 థెస్సలొనీకయులకు 5:4, 5). వెలుగునకును చీకటికిని మధ్య నుండు సంఘర్షణనుబట్టి, అంధకార సంబంధులగు లోకనాధులతో పోరాడునట్లు క్రైస్తవులు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనవలెను (ఎఫెసీయులకు 6:11, 12).

(3) మనము చీకటిలో నడుచుకొనకుండునట్లు యేసును, వెలుగైయున్నవానిని, వెంబడింపవలెను (యోహాను 8:12). దుష్టుని సంబంధులవలె జీవించువారు వెలుగును ద్వేషించుదురు ఏలయనగా వారు చీకటిని ఇష్టపూర్వకంగా ప్రేమింతురు (యోహాను 3:20). చీకటిలో నుండు వారు దేవునితో సహవాసము కలిగియుండనేరరు, కానీ వెలుగులో నడుచుకొనువారు దేవునితో కూడ సహవాసము కలిగియుందురు (1 యోహాను 1:6, 7). వీరు వెలుగుకుమారులై యున్నారు (1 థెస్సలొనీకయులకు 5:5).

(4) క్రీస్తు రాజ్యము పరలోకమందును భూమి మీదను గల ఆయన యొక్క ప్రస్తుత పరిపాలనయై యున్నది (మత్తయి 28:18), అది ఆయన పునరుత్థానుడై పరలోకమందున్న తండ్రి కుడిపార్శ్వమునకు ఆరోహణమైన పిదప మొదలయ్యింది (ఎఫెసీయులకు 1:20-23; 1 పేతురు 3:22). ఆయన తిరిగి వచ్చు పర్యంతము ఆయన ఏలుబడి కొనసాగును. ఆ సమయంలో ఆయన రాజ్యమును తండ్రికి తిరిగి అప్పగించును (1 కొరింథీయులకు 15:22-27). ఈ రెండు అధికారముల క్రింద నుండువారి పరిస్థితి విభిన్నముగా నుండును:

| | *సాతాను రాజ్యము* | *క్రీస్తు రాజ్యము* |
|---|---|---|
| అపొస్తలుల కార్యములు 26:18 | "అంధకారము"<br>"సాతాను అధికారము" | "వెలుగు""<br>'దేవుడు" |
| | | "పాపక్షమాపణ మరియు పరిశుద్ధపరచబడిన వారిలోస్వాస్థ్యమును పొందుకొందురు" |
| 1 పేతురు 2:9 | | "ఏర్పరచబడిన వంశము"<br>"రాజులైన యాజకసమూహము"<br>"పరిశుద్ధ జనము"<br>"దేవుని సొత్తయిన ప్రజలు" |
| 1 పేతురు 2:10 | "ప్రజలు కాదు"<br>"కనికరింపబడలేదు" | "దేవుని ప్రజలు"<br>"కనికరింపబడినవారు" |

వారు పాపక్షమాపణ పొంది పరిశుద్ధపరచబడినవారిలో స్వాస్థ్యమును పొందునట్లు అన్యజనులను అంధకారములో నుండి వెలుగులోనికిని, అపవాది అధికారములో నుండి దేవుని రాజ్యములోనికిని తెచ్చుట పౌలు బాధ్యతయై యుండినది (అపొస్తలుల కార్యములు 26:18). ఈ విధంగా, పాపములు క్షమింపబడుట ద్వారా, ప్రజలు దుష్టుని ఆధీనములో నుండి విడిపింపబడి యేసు రాజ్యములోనికి మార్చబడినవారౌదురు. ఒకడు బాప్తిస్మము

పొందినప్పుడు (అపొస్తలుల కార్యములు 2:38; 22:16), వాడు నీటి మూలముగాను ఆత్మ మూలముగాను జన్మించినప్పుడు (యోహాను 3:5; అపొస్తలుల కార్యములు 8:12) ఇది జరుగును.

క్రీస్తునందున్నవారు పాపక్షమాపణ పొందినవారై యున్నారు (కొలొస్సయులకు 1:14). ఒకడు బాప్తిస్మము సమయంలో క్రీస్తునందు ప్రవేశించును (రోమీయులకు 6:3; గలతీయులకు 3:27), అపవాది అధికారము క్రింద ఉన్నవారిని క్రీస్తు రాజ్యములోను ఉన్నవారిని వేరు చేయు హద్దును క్రీస్తులో ఉన్నవాడు దాటును.

**సంతోషముపై దృష్టిని కేంద్రీకరించుట (1:11బి, 12)**

క్రైస్తవుడు సంతోషించుట మరియు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట వాడు వాని మనస్సును కేంద్రీకరించు విషయముపై ఆధారపడి యుండును. ఒకడు వాని హృదయమును సంతోషముతోను కృతజ్ఞతతోను నింపు విషయముల గూర్చి ఆలోచించవచ్చును (ఫిలిప్పీయులకు 4:8) లేదా వానికి విచారము కలిగించి వానిని కృతజ్ఞత లోనివాడుగా చేయు సమస్యలతో వాని హృదయమును నింపుకొనవచ్చును. వారు అల్లారు ముద్దుగా పెంచుకొనిన కుక్క చనిపోయింది గనుక ఆమె తండ్రి దానిని పాతిపెట్టుచుండగా ఆ చిన్నది దుఃఖముఖురాలై కిటికిలో నుండి చూచుచుండినది. దీనిని గమనించిన తల్లి ఆ పాపను మరొక కిటికీ యొద్దకు తీసికొనివెళ్లి, నిండుగా మెండుగా పుష్పించి ఇటీవలనే చూడముచ్చటగా వికసించుటకు ఆరంభించిన ఒక గులాబీ పుష్పము వంక ఆ చిన్నదాని దృష్టిని మళ్లించింది. ఆ బిడ్డ తన మనస్సును కేంద్రీకరించుచుండిన విషయము మారినందునుబట్టి ఆమె దుఃఖము సంతోషముగా మారినది. క్రైస్తవులమైన మనము, సరైన సద్విషయములపైనను సద్గుణములపైనను మన మనస్సులను కేంద్రీకరించుట ద్వారా మన హృదయములు సంతోషముతోను కృతజ్ఞతతోను నిండినవారమై యుండగలము.

**క్రీస్తు రాజ్యనివాసులముగా చేయబడుట (1:13)**

రక్షింపబడునట్లు నశించినవారు దేవుని వాక్యమును స్వీకరించి, దాని ఉపదేశములను విశ్వసించి, వినయముతో వాటికి లోబడవలెను. నశించినవారిని దేవుడు తన ప్రియకుమారుని రాజ్యనివాసులనుగా చేయు గడియను లూకా బయలుపర్చాడు. "కాబట్టి, అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిన; ఆ దినమందు ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి" అని ఆయన రచించాడు (అపొస్తలుల కార్యములు 2:41). రక్షింపబడిన వీరిని సంఘములోనికి మార్చుచుండినది ప్రభువే: "మరియు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను" (అపొస్తలుల కార్యములు 2:47).

---

సుచనలు

[1]William Hendriksen, *Exposition of Colossians and Philemon,* New Testament Commentary (Grand Rapids, Mich.: Baker Book House, 1964), 56. [2]రోమీయులకు 1:9, 10; 2 కొరింథీయులకు 13:7, 9; ఎఫెసీయులకు 1:16; ఫిలిప్పీయులకు 1:3–6; 1 థెస్సలొనీకయులకు 1:2, 3; 2 థెస్సలొనీకయులకు 1:11, 12; 2 తిమోతి 1:3–5; ఫిలేమోను వచనాలు 4–6 చూడుము. [3]రోమీయులకు 15:30–32; 2 కొరింథీయులకు 1:11; ఫిలిప్పీయులకు 1:19;

1 థెస్సలొనీకయులకు 5:25; 2 థెస్సలొనీకయులకు 3:1, 2; ఫిలేమోను వచనం 22 చూడుము. [4]యోహాను 12:3; అపొస్తలుల కార్యములు 5:3; రోమీయులకు 1:19; ఫిలిప్పీయులకు 4:18 చూడుము. [5]రోమీయులకు 6:4; 1 కొరింథీయులకు 7:17; 2 కొరింథీయులకు 5:7; 10:3; గలతీయులకు 5:16; 6:16; ఎఫెసీయులకు 2:10; 5:2, 8; కొలొస్సయులకు 2:6, 7; 1 థెస్సలొనీకయులకు 2:11, 12; 4:1, 2 చూడుము. [6]రోమీయులకు 5:2; 11:20; 14:4; 1 కొరింథీయులకు 15:1; 16:13; ఎఫెసీయులకు 6:11, 13, 14; ఫిలిప్పీయులకు 4:1; కొలొస్సయులకు 4:12; 1 థెస్సలొనీకయులకు 3:8; 2 థెస్సలొనీకయులు 2:15 చూడుము. [7]ప్రజలను సంతోషపర్చవలెనని మత్తయి 14:6; మార్కు 6:22; అపొస్తలుల కార్యములు 6:5; రోమీయులకు 15:1, 2; 1 కొరింథీయులకు 7:33, 34; 10:33; గలతీయులకు 1:10; 1 థెస్సలొనీకయులకు 2:4లో సలహా ఇవ్వబడినది. దేవుని సంతోషపర్చుట గూర్చిన అభిప్రాయము రోమీయులకు 8:8; 1 కొరింథీయులకు 7:32; 1 థెస్సలొనీకయులకు 2:4, 15, 16; 4:1–2లో చర్చింపబడినది. [8]A. T. Robertson, *Paul and the Intellectuals: The Epistle to the Colossians,* rev. and ed. W. C. Strickland (Nashville: Broadman Press, 1959), 36. [9]H. C. G. Moule, *The Epistles to the Colossians and to Philemon,* The Cambridge Bible for Schools and Colleges (Cambridge: University Press, 1893; reprint, 1902), 73. [10]*The Greek New Testament,* 4th rev. ed., ed. Barbara Aland, Kurt Aland, Johannes Karavidopoulos, Carlo M. Martini, and Bruce M. Metzger (Stuttgart: United Bible Societies, 1998).

[11]J. B. Lightfoot, *St. Paul's Epistles to the Colossians and to Philemon,* rev. (London: Macmillan & Co., 1916), 139. [12]Robert G. Bratcher and Eugene A. Nida, *A Translators Handbook on Paul's Letters to the Colossians and to Philemon,* Helps for Translators (New York: United Bible Societies, 1977), 20. [13]Moule, 76. [14]Bratcher and Nida, 20. [15]E. K. Simpson and F. F. Bruce, *Commentary on the Epistles to the Ephesians and the Colossians,* The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1957), 191. [16]Ibid., 189-90.